ప్రజాశక్తి

మంగళవారం 02 మే 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

రైతును ముంచిన వాన

- పంటలను కాపాడుకునేందుకు తంటాలు
- మిర్చి, జొన్న, మొక్కజొన్నకు నష్టం

ప్రజాశక్తి -గుంటూరు జిల్లాప్రతినిధి



ముప్పాళ్ల మండలంలో మొక్కజొన్న పంటను ఆరబెట్టుకుంటున్న రైతులు

ఉపరితల ద్రోణి ప్రభావంతో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో వర్షాలు కొనసాగుతున్నాయి. ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు పల్నాడు జిల్లాలో కుండపోతగా వర్షం కురిసింది. కళ్లాల్లో వున్న జొన్న, మొక్కజొన్న, మిర్చి పంటలకు నష్టం వాటిల్లింది. గుంటూరు జిల్లాలో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. కళ్లాల్లో ఆరబోసిన మిర్చి తడిసిపోయి రైతులు ఆందోళన చెందుతున్నారు. మాచర్లలో అత్యధికంగా 100 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. వరి, జొన్న, మొక్కజొన్న, మిర్చిపంటలకు బాగా నష్టం జరిగింది. కోతకు సిద్ధంగా ఉన్న వరి, కోసి ఆరబోసిన మొక్కజొన్న, మిర్చి పంటలు తడిసిపోయాయి. వట్టిచెరుకూరులో భారీ వర్షం కురిసింది. పొలాల్లో ఆరబోసిన మిర్చి, మొక్కజొన్న దెబ్బతిన్నాయి. మిర్చి తడిసి రంగు మారుతోందని రైతులు వాపోతున్నారు.

పట్టాలు కప్పినా భారీ వర్షం కురిసి నీరు నిలిచి పట్టాలలోంచి మిరప, మొక్కజొన్న తడిసిపోయింది. పట్టాలు తీసే సమయంలో కూడావర్షం నీరు పంటపై పడి నాణ్యత దెబ్బతింటున్నారు. పొలాల్లో మొక్కజొన్న, మిర్చి, జొన్న పంటలను ఎండబెట్టుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. ప్రత్తిపాడు మండలంలో కల్లాలో ఆరబోసిన మిర్చి, మొక్కజొన్నపై రైతులు ముందస్తుగా పట్టాలు కప్పి ఉంచినా కొన్ని చోట్ల గాలులకు పట్టాలు ఎగిరిపోయి పంటలు తడిసిపోయాయి. మరికొన్ని చోట్ల పట్టాలపై నీరు చేరి అధికనష్టం జరిగింది. మాచర్లలో మామిడి, బొప్పాయి, అరటి పంటలు దెబ్బతిన్నాయి.

మిర్చి పంట చివరి కోతలకు సిద్ధంగా ఉన్న పల్నాడు ప్రాంతంలో భారీ వర్షాలకు నష్టం జరిగిందని రైతులు వాపోతున్నారు. అచ్చంపేట మండలంలో ఇసుక బట్టీలు నీట మునిగి కార్మికులకు పనులు లేకుండా పోయాయి. ముప్పాళ్ల మండలంలో సోమవారం తెల్లవారుజామున భారీవర్షం కురిసింది. ఆరబోసిన మిర్చిని కాపాడుకునేందుకు రైతులు ఉరుకులు పరుగులు పెట్టారు. మిర్చి, మొక్కజొన్న పంటలకు కొంత తడిసి రైతులు నష్టపోయారు. మిర్చి రంగుమారి తెల్లకాయలుగా మారుతున్నాయి. ▶ 2లో

పసుపు రైతులకు మరోసారి నష్టం

తడిసిందనే పేరుతో రూ.వెయ్యి ధర తగ్గిస్తున్న వ్యాపారులు

2 లో

అప్పుల బాధతో కౌలురైతు ఆత్మహత్య

ప్రజాశక్తి కారెంపూడి



కూరాకుల ప్రసాద్ (ఫైల్)

అప్పుల బాధతో కౌలురైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని గాదేవారిపల్లిలో సోమవారం చోటుచేసుకుంది. మృతుని కుటుంబీకుల వివరాల ప్రకారం.. గాదేవారిపల్లికి చెందిన కూరాకుల ప్రసాద్ (40) మూడేళ్లుగా తనకు ఉన్న ఎకరం పొలంతో పాటు మరో రెండెకరాలను ఎకరం రూ.25 వేలు చొప్పున కౌలుకు తీసుకొని మిర్చి సాగు చేశాడు. ఈ ఏడాది పైరుకు తెగులు సోకి రెండు ఎకరాలకు 9 క్వింటాళ్ల దిగుబడే వచ్చింది. గతేడాది సైతం నష్టాలు రావడంతో రూ.7లక్షల వరకు అప్పులయ్యాయి. వీటిని తీర్చేవిషయమై తీవ్ర ఒత్తిడి, మనస్థాపానికి గురైన ప్రసాద్ తన ఇంట్లోనే ఉరేసుకున్నాడు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు.

యడవల్లి దళితుల భూములకు సరైన పరిహారం ఇవ్వకుంటే

తొలకరిలో సాగు ప్రారంభిస్తాం

- సిఎం, మంత్రికి మాజీ ఎంపి మధు అల్టిమేటం
- నియోజకవర్గంలో పేదల సాగులో ఉన్న భూములకు పట్టాలివ్వాలని డిమాండ్
- చిలకలూరిపేటలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో బహిరంగ సభ

2 లో



సభలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్, వేదికపై మధు, ఇతర నాయకులు



గుంటూరు సభలో మాట్లాడుతున్న దయా రమాదేవి

నీలి నింగిలో ఎర్రజెండా రెపరెపలు

వార్తలు లోపలి పేజీల్లో



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కెఎస్ లక్ష్మణరావు, ఎన్.వెంకటేశ్వర్లు

ఉద్యమ, విజ్ఞాన కేంద్రంగా రూపుదిద్దాలి

ఎమ్మెల్యే కెఎస్ లక్ష్మణరావు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు - చేబ్రోలులో యుటిఎఫ్ మండల కార్యాలయం ప్రారంభం

2 లో

బిజెపితో దేశానికి ప్రమాదం

ఈద్ మిలాప్ కార్యక్రమంలో మాజీ ఎంపి మధు

ప్రజాశక్తి-గుంటూరు

బిజెపి విధానాలతో భారతదేశం ప్రమాదంలో ఉందని మాజీ ఎంపి పి.మధు అన్నారు. మతంతో సంబంధం లేకుండా ప్రజలంతా ఐకమత్యంతో కేంద్రం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఆవాజ్ ఆధ్వర్యంలో ముస్లిం, ఇతర మతాల ప్రజల మధ్య ఐకమత్యానికి చిహ్నంగా స్థానిక బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో ఆదివారం రాత్రి ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె.బాషా అధ్యక్షత వహించారు. మధు మాట్లాడుతూ బిజెపి పాలనలో మైనార్టీలే కాకుండా దేశమే ప్రమాదంలో పడిందన్నారు. ప్రజాస్వామ్యం, పార్లమెంటరీ వ్యవస్థ, లౌకిక తత్వం, రాజ్యాంగాన్ని బిజెపి ధ్వంసం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ సామాన్యులపై భారాలు మోపుతున్నారన్నారు. పాలు, పెరుగు, బియ్యంపైనా పన్ను విధించటం గతంలో ఎప్పుడూ లేదన్నారు. ఒకే దేశం ఒకే పన్ను పేరుతో కార్పొరేట్లకు, సామాన్యులకు ఒకే విధమైన పన్నుల విధానం అమలు చేయటం అన్యాయమని చెప్పారు. దళితులు, గిరిజనుల రిజర్వేషన్లు, స్కాలర్‌షిప్పులు కుదిస్తున్నారని విమర్శించారు. ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపికి రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన లొంగిపోయిన దేశాన్ని రక్షించుకోవటానికి నేపథ్యంలో ప్రజలు ఐక్యంగా పోరాడాలని కోరారు. లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు సిఎస్ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ముస్లిములు, ముస్లిమేతరుల మధ్య ఐక్యతకు గుర్తుగా ఇటువంటి కార్యక్రమం నిర్వహించటం అభినందనీయమన్నారు. ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎ.చిష్టీ ▶ 2లో



మాట్లాడుతున్న మధు



బహుమతులు ప్రదానం చేస్తున్న తులసిదాస్, హరికిషోర్

కార్మికుల పక్షపాతి ప్రజాశక్తి

తాడేపల్లి ప్రజాశక్తి డెయిలీ ప్రింటింగ్ ప్రెస్‌లో మేడే

ప్రజాశక్తి -తాడేపల్లి

కార్మికులు, కష్టజీవులు తరపున ప్రజాశక్తి నికరంగా పనిచేస్తుందని ప్రజాశక్తి ఎడిటర్ తులసీదాస్ చెప్పారు. మే డే సందర్భంగా పట్టణంలోని ప్రకాష్‌నగర్ ప్రజాశక్తి డెయిలీ ప్రింటింగ్ ప్రెస్‌లో సోమవారం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కాజ నుండి వచ్చిన చిన్నారులు ప్రదర్శించిన కోలాటం అందరి అభినందనలు పొందింది. ప్రజాశక్తి సిబ్బంది కుటుంబంలోని చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. తొలుత మేడే జెండాను మారుతి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రింటింగ్ ప్రెస్ మేనేజర్ టివి సురేష్‌రాజు అధ్యక్షతన నిర్వహించిన సభలో తులసీదాస్ మాట్లాడుతూ 8 గంటల పనిదినం కోసం కార్మికులు రక్తతర్పణం గావించిన రోజు మేడే స్ఫూర్తితో ప్రజాపోరాటాలకు ఆలంబనంగా ప్రజాశక్తి నిలుస్తుందని పేర్కొన్నారు. అరుణపతాకను కార్మికులకు, కష్టజీవులకు అందించిన ఈరోజు కార్మికవర్గం ప్రతినబూని, పట్టుదలతో పనిచేయాల్సి ▶ 2లో



కుంచనపల్లిలో పసుపు కళ్లాన్ని పరిశీలిస్తున్న రైతుసంఘం నాయకులు

పసుపురైతులకు మరోసారినష్టం

పంట తడిసిందనే పేరుతో రూ.వెయ్యి ధర తగ్గిస్తున్న వ్యాపారులు

క్వింటాళ్ రూ.10 వేలకు కొనాలని రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్:అకాల వర్షాలకు పంటలు తడిసి నష్టపోయిన రైతులందరికీ పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు కోరారు. ఈ మేరకు ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లిలో తడిసిన పసుపు కళ్లాలను రైతు సంఘం నాయకులు సోమవారం పరిశీలించారు. శివశంకరరావు మాట్లాడుతూ గత డిసెంబర్‌లో అకాల వర్షాలకు వివిధ పంటలతో పాటు పసుపు పంట కూడా దెబ్బతిందని గుర్తు చేశారు. సరైన ధరల్లేక పసుపు రైతులు నష్టాల ఊబిలో కూరుకుపోయారని చెప్పారు. మార్చిలో, గత మూడ్రోజులుగానూ కురుస్తున్న వర్షాలకు వండి, ఆరబోసిన పసుపు తడిసిందని చెప్పారు. దీంతో ఇప్పటికే ఉన్న ధరకు రూ.వెయ్యి తగ్గించి అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. క్వింటాళ్‌కు రూ.6,800 మద్దతు ధరను ప్రకటించిన ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని, దీంతో ప్రస్తుతం రూ.4,800-5200 మాత్రమే మార్కెట్‌లో దక్కుతోందని తెలిపారు. ఇప్పుడు వర్షంతో రంగుమారిందనే నెపంతో వ్యాపారులు రూ.వెయ్యి దగ్గిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని, క్వింటాళ్ రూ.10 వేలకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జొన్న, మొక్కజొన్న పంటలకు కూడా సరైన ధరల్లేక రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం సత్వరమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. పరిశీలనలో రైతుసంఘం మండల అధ్యక్షులు ఎం.శ్రీనివాసరెడ్డి, నాయకులు డి.వెంకటరెడ్డి, కె.శివన్నారాయణ, రైతులు డి.శ్రీనివాసరెడ్డి, ఎం.శ్రావణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతును ముంచిన వాన

(మొదటి పేజీ తరువాయి)

మొక్కజొన్న పంట నిమ్ముకు రంగు మారి బుజ్జు పట్టే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఆది, సోమ వారాల్లో పల్నాడు, గుంటూరు జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం వల్ల దాదాపు 12 మండలాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. మాచర్ల, పిడుగురాళ్ల, రెంటచింతల, ఈపూరు, క్రోసూరు, మాచవరం, ముప్పాళ్ల, అచ్చంపేట, దుగ్గిరాల, వట్టిచెరుకూరు, తాడికొండ, బెల్లంకొండ మండలాల్లో పంటలకు నష్టం జరిగి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మాచర్లలో భారీ వర్షం కురవడంతో రహదారులపై వర్షం నీరు ఏరులై పారింది. మరోవైపు వర్షాలతో వేసవి తీవ్రత తాత్కాలికంగా తగ్గింది. చల్లటి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడింది. మరో వైపు వర్షాలతో జగనన్న కాలనీల్లో ఇళ్లనిర్మాణం నిలిచిపోయింది. వేసవిలో వేగంగా ఇళ్లనిర్మాణం చేపట్టాలన్న అధికారుల లక్ష్యంకు కొన్ని మండలాల్లో ఇబ్బంది ఏర్పడింది.

బిజెపితో దేశానికి ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ దేశంలో మైనార్టీలపై సాంస్కృతిక దాడి జరుగుతోందని ఆందోళన వెలిబుచ్చారు. ప్రజలంతా సమానమేనని ఇస్లాం చెబుతుందని, రంజాన్ సందేశాన్ని అర్థం చేసుకొని ఐకమత్యంతో మెలగాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ మతం వ్యక్తిగతమని, తన మతమే గొప్పదని, ఇతర మతాలు తక్కువనే భావజాలం కలిగిన మతతత్వం, మతోన్మాద విధానాలు ప్రమాదకరమని అన్నారు. ప్రజల మధ్య మతోన్మాద చిచ్చు రేపుతున్న బిజెపి విధానాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎస్‌కె.బాషా మాట్లాడుతూ 2002 నుండి ఆవాజ్ సంస్థ ముస్లిం మైనార్టీల అభివృద్ధి, భద్రత, లౌకిక వాదం పరిరక్షణకు కృషి చేస్తుందని చెప్పారు. ముస్లిమ్ ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ కలాం, సమాచార హక్కు చట్టం కార్యకర్త షేక్.బాజి, నో అవర్ హిస్టరీ ఛైర్మన్ సూఫీ ఇమ్రాన్, అల్లాబక్షు, బిఎస్‌పి నాయకులు వాసు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కళాధర్, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభుదాసు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు,

ఉద్యమ, విజ్ఞాన కేంద్రంగా రూపుదిద్దాలి

ప్రజాశక్తి - చేబ్రోలు

ఉద్యమ, విజ్ఞాన కేంద్రంగా ఉపాధ్యాయ భవన్‌ను రూపొందించాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రమైన చేబ్రోలులో యుటిఎఫ్ మండల కార్యాలయం (ఉపాధ్యాయ భవన్)ను లక్ష్మణరావు, వెంకటేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ పతాకాన్ని యుటిఎఫ్ మండల గౌరవాధ్యక్షులు ఐ.శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభకు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. లక్ష్మణరావు, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుటిఎఫ్ సామాజిక స్పృహ కలిగిన సంఘమని, ఉపాధ్యాయ సమస్యలతో పాటు ఉత్పత్తికి మూల కేంద్రమైన అశేష కార్మిక, రైతు సమస్యలపైనా స్పందించాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణానికి కృషి చేసిన యుటిఎఫ్ మండల కమిటి నాయకులర, సారధ్యం వహించిన జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరావును అభినందించారు. రాష్ట్ర సహాధ్యక్షులు కుసుమ కుమారి మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో గుంటూరు, తెనాలి, పొన్నూరులో యుటిఎఫ్ కార్యాలయాలు ఉన్నాయని, నాలుగో కార్యాలయంగా చేబ్రోలు ప్రాంతంలో ఉపాధ్యాయ భవన్ నిర్మాణం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రచురణ కమిటీ ఛైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ యుటిఎఫ్ పట్ల ఉపాధ్యాయులకు ఉన్న నమ్మకం, అభిమానం వెలకట్టలేనిదని అన్నారు. దానివల్లే కార్యాలయాల నిర్మాణం సాధ్యమవుతుందని చెప్పారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.ఆదిలక్ష్మి మాట్లాడుతూ ఉద్యమాల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. కళాధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయలపై ప్రభుత్వ దాడిని ఉద్యమాల ద్వారానే తిప్పికొట్టగలమని చెప్పారు. కార్యక్రమంలో దీప్తి పబ్లికేషన్స్ అధినేత ఎ.ఆంజనేయులు, యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.రమేష్‌బాబు, డి.నాగేశ్వరరావు, నాయకులు కె.పార్వతి, ఎం.శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, అన్నపూర్ణ, విజయరాజు, సహదేవుడు, జెవివి నాయకులు ఎల్.వేణుగోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కార్మికుల పక్షపాతి ప్రజాశక్తి

(మొదటి పేజీ తరువాయి)



ఉందని చెప్పారు. ప్రజాశక్తి సిబ్బంది మొత్తం ఆ ఒరవడి కొనసాగించాలని కోరారు. నేటికీ దోపిడీకి గురవుతున్న శ్రామికులకు, కార్మికులకు దిక్సూచిలా ప్రజాశక్తి నిలబడుతుందని, ప్రతి అక్షరం ప్రజల పక్షం వహిస్తున్న ప్రజాశక్తికి ప్రజలు తమ అండదండలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ హరికిషోర్, సిజిఎం వై.అచ్యుతరావు, కె.గడ్డన్న, హెచ్ఆర్ జనరల్ మేనేజర్ తోడర్‌మల్, మహిళా శాఖ కార్యదర్శి భవానీ, పద్మ, ప్రజాశక్తి సిబ్బంది పాల్గొన్నారు.

యడవల్లి దళితుల భూములకు సరైన పరిహారం ఇవ్వకుంటే

తొలకరిలో సాగు ప్రారంభిస్తాం



సభకు హాజరైన జనం

ప్రజాశక్తి - చిలకలూరిపేట :యడవల్లి దళితుల నుండి ప్రభుత్వం అక్రమంగా తీసుకున్న భూముల విషయంలో 2013 భూసేకరణ చట్టం పరిహారం ఇవ్వకుంటే ఆ భూముల్లో తొలకరి మొదలైన వెంటనే సాగును ప్రారంభిస్తామని మాజీ ఎంపి పి.మధు ప్రకటించారు. యడవల్లితోపాటు చిలకలూరిపేట నియోజకవర్గంలోని 117 గ్రామాల్లో పేదలు సాగు చేస్తున్న భూములకు శాశ్వత భూహక్కు పత్రాలు ఇవ్వాలని, మురికిపూడిలో అసైన్డ్ భూములు గ్రానైట్ మైనింగ్ నిమిత్తం తహశీల్దార్ ఇచ్చిన ఎన్‌ఒసిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భూపట్టాలు, భూములు కోల్పోయిన రైతులకు 2013 భూసేకరణ చట్టం కింద పరిహారం, లేబర్ కోడ్‌ల రద్దు తదితర డిమాండ్లపై మేడే సందర్భంగా పట్టణంలోని కళామందిర్ సెంటర్‌లో సోమవారం భారీ బహిరంగ సభ నిర్వహించారు. సభకు కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ అధ్యక్షత వహించగా మధు మాట్లాడుతూ యడవల్లి భూములను మైనింగ్ పేరుతో టిడిపి ప్రభుత్వం లాక్కుంటోందంటూ సాక్షి పత్రికలో వచ్చిన కథనాలు ఇప్పుడు ఏమయ్యాయని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భూములకు పట్టాలిస్తామంటూ రజిని, జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నిలదీశారు. బైపాస్ రోడ్ల పేరుతో భూములు తీసుకుని 1.70 కోట్లు పరిహారం ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని, యడవల్లి బాధితులు దళితులు కాబట్టి వారికి ఎకరాకు రూ.ఏడెనిమిది లక్షలతో పరిపెట్టారని మండిపడ్డారు. అప్పాపురం, వేలూరు, గురుజవోలు, నాదెండ్ల, దింతినంపాడు, కారుచోల, మైదవోలు, పాతసొలస, తూబాడు, గణపవర తదితర గ్రామాల్లో సుమారు 750 ఎకరాల చెరువు భూములను 115 ఏళ్ల క్రితం నుండే దళితులు, పేదలు సాగు చేసుకుంటున్నారని, వారివద్ద భూములు లాక్కోవడం న్యాయమా? అని ప్రశ్నించారు.

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్ మాట్లాడుతూ కార్మికుల శ్రమను రాష్ట్ర ప్రభుత్వం మద్యం రూపంలో దోచుకుంటోందని అన్నారు. రాష్ట్రంలో 27 స్పిన్నింగ్ మిల్లులు ప్రస్తుతం నడవలేని పరిస్థితిలో ఉన్నాయని, వాటిపై సిఎం ఆలోచించాలని కోరురు. వీటిల్లో పనికోసం వచ్చిన బీహార్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల వలస కూలీలు సరిగా పనుల్లేక అవస్థ పడుతున్నారని, రూ.200-250 కూలితో వారు ఎలా బతుకుతారని అన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు అంద్ర మాల్యాద్రి, జి.రవిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, కె.రోశయ్య, సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మురికిపూడిలో 125 ఎకరాలు అధికార పార్టీ ముఖ్యమంత్రి జగన్ తమ్ముడు ఎంపీ అవినాష్‌రెడ్డి తండ్రి ప్రతాపరెడ్డికి కట్టబెట్టారన్నారు. పైగా ఆ భూములు సాగు చేసుకుంటున్న బాధితులపైనే తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. అట్రాసిటీ కేసులు నీరుగారుతున్నాయని చెప్పారు. ఈ అన్యాయాలపై ఇప్పటికే గ్రామాల్లో ప్రచారయాత్ర నిర్వహించామని, సమస్య పరిష్కారం అయ్యేవరకూ పోరాడతామని ఉద్ఘాటించారు. సభలో వివిధ సంఘాల నాయకులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

అకాల వర్షంతో తడిచిన పంట

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలో ఆదివారం అత్యధిక వర్షపాతం కురిసింది ఆదివారం మధ్యాహ్నం నుండే ఉరుములు మెరుపులతో కూడిన వర్షం గంటకు పైగా కురిసింది తిరిగి రాత్రి మూడు గంటలకు పైగా వర్షం కురిసింది ఈ మధ్యకాలంలో ఇంతటి వర్షపాతం నమోదు కావడం జరగలేదు.తహశీల్దార్ కార్యాలయ అధికారులు ఆదివారం ఒక్కరోజే 101 ఎంఎం వర్షపాతం నమోదైనట్లుగా తెలిపారు. కురిసిన వర్షానికి స్థానిక పిడబ్ల్యుడి కాలనీలోనే పెద్ద వృక్షం కొమ్మ విరిగిపడింది. నిన్న మధ్యాహ్నం వర్షంతో పాటు వీచిన ఈదురు గాలులకు ఈ చెట్టు విరిగిపడింది. సమయానికి అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది మామిడి తోటలకు స్వల్పంగా నష్టం జరిగింది. వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం పంటలకు ఎటువంటి నష్టం లేదని తెలిపారు **రెంటచింతల:**అకాల వర్షాల వలన రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఆదివారం రాత్రి నుంచి సోమవారం వేకువ జాము వరకు మండలంలో భారీ వర్షం కురిసింది సుమారు 46.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయినట్లు అధికారులు పేర్కొన్నారు. చాలా చోట్ల వరి కోతలు ముగిసాయి. మిర్చి కూడా చివరి దశకు చేరాయి అయినప్పటికీ మిర్చి రైతులు అకాల వర్షాలకు నానా ఇబ్బందులు పడ్డారు. మిర్చి కల్లాలలో ఉన్నందున కాయలు తడిసిపోయాయని రైతులు తెలిపారు. తక్కువ మొత్తంలో మిర్చి పైరును సాగు చేశామని చివరి దశలో కొంచెం నష్టం ఈ వర్షాల వలన వస్తుందని రైతులు తెలిపారు. **అచ్చంపేట :** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అచ్చంపేట మండలంలోని ఇటుక బట్టీల పరిశ్రమలో తీవ్ర నష్టం వాటిల్లింది. ఇటుక కోయించుకొని బట్టీలకు తరలించేందుకు ఉన్న క్రమంలో కళ్ళంలోనే పచ్చి ఇటుక గుళ్ళు తడిసి ముద్దయ్యాయి. **ముప్పాళ్ల:**మండలంలో సోమవారం తెల్లవారుజామున కురిసిన ఆకాల వర్షంతో అన్నదాతలు ఆందోళన చెందారు. ఆఖరి కోత కోసి కల్లాలలో ఆరబెట్టినా మిర్చి,మొక్కజొన్న పంటలు తడిసాయి. పట్టలు కప్పినా కల్లాలలో నీరు నిలబడింది. ఎక్కువ శాతం మొక్కజొన్న తడిసింది.



గుంటూరు



తెనాలి

ఘనంగా కార్మిక దినోత్సవం వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు:ప్రజా రవాణా సంస్థ ఆర్టీసీని బలోపేతం చేసుకునేందుకు ఆర్టీసీ ఉద్యోగులు ప్రజలతో కలిసి ప్రజా ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందని ఆర్టీసి స్టాఫ్‌అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి యం.హరిప్రసాద్ పిలుపునిచ్చారు.మేడే కార్మిక వర్గ దీక్షా దినోత్సవం సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ బస్టేషన్ వద్ద ఫెడరేషన్ పతాకావిష్కరణ చేశారు. ఫెడరేషన్ సీనియర్ నాయకులు కె.సాంబిరెడ్డి పతాకావిష్కరణ చేయగా, జిల్లా కార్యదర్శి టి.వి.జి.రవిశంకర్, అధ్యక్షులు జి.రామకష్ణ, గుంటూరు-1 డిపో కార్యదర్శి మల్లాది రామకృష్ణ, 2 డిపో నాయకులు ఆర్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు**తెనాలి**: అంధ్రప్రదేశ్ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పోరేషన్ ముఠా కార్మిక సంఘం నిర్వహించిన మేడే వేడుకల్లో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానిక చెంచుపేట గోడౌన్స్‌లో కార్మికులు ఏర్పాటు చేసిన జండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. సుందరయ్య స్ఫూర్తితో కార్మికులు ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపిఎస్‌డబ్ల్యూసి గోడౌన్స్ మేనేజర్ ఎం.శ్రీనివాసరావు, ముఠాకార్మిక సంఘ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ ఆద్వర్యంలో స్థానిక స్వరాజ్ టాకీస్ కూడలిలో మే డే వేడుకలు నిర్వహించారు. ముట్టడి నాటిక రచయిత ప్రకాశరావు జండా ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కామ్రేడ్ కనపర్తి బెన్హర్ కార్మిక దినోత్సవంపై మాట్లాడారు. ఆటోనగర్‌లో టిఎన్‌టియూసి ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. టిఎన్‌టియూసి అధ్యక్షులు వై.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని, జండా ఆవిష్కరించారు. పాల్గొన్నారు. ముఠా కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు స్థానిక గంగానమ్మపేట ముఠా కార్మిక సంఘం కార్యాలయం వద్ద నిర్వహించారు. మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ గడవర్తి సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొని కార్మికులకు కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ముఠాకార్మికుల సంఘం ఆధ్వర్యంలో ముఠాకార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నర్రా సాంబయ్య, కన్నెగంటి మురళీకృష్ణ, నాయకులు ఎస్.నారాయణ ప్రసాద్ పాల్గొని జెండా ఆవిష్కరించారు.

చికిత్స పొందుతున్న మహిళా కూలీ మృతి

ప్రజాశక్తి-తెనాలి

మొక్కజొన్న కూలికి వెళ్ళిన మహిళ ప్రమాదవశాత్తు మతి చెందిన ఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం చుండూరు మండలం దుండిపాలెం గ్రామానికి చెందిన బుర్రి చిట్టెమ్మ (62) వ్యవసాయ కూలీగా జీవిస్తోంది. ఆదివారం ఉదయం రూరల్ గ్రామం బుర్రిపాలెం ప్రాంతంలో మిషన్‌లో జొన్న కంకులు వేసే పని నిమిత్తం కూలీలతో కలిసి వెళ్లింది. పని అయిపోయిన తర్వాత తిరిగి వచ్చే క్రమంలో చిన్న కంకులను వేసే ట్రాలీపై ఎక్కి కూర్చొని వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు మిషన్‌పై నుండి జారిపడి గాయపడింది. 108 అంబులెన్స్ తెనాలి జిజిహెచ్‌కు తరలించగా, ప్రథమ చికిత్స అనంతరం, మెరుగైన చికిత్స నిమిత్తం వడ్లమూడి డివిసి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందింది.



రైతులను సత్కరించి, ప్రశంసా పత్రాలు అందజేస్తున్న పల్నాడు కలెక్టర్ శివశంకర్

అధిక దిగుబడులు సాధించిన రైతులకు సన్మానం

ప్రజాశక్తి-నరసరావుపేట

ఆధునిక సాంకేతిక విధానాలతో పంటలు సాగు చేస్తూ, అధిక దిగుబడులను సాధించి ఆదర్శంగా నిలిచే ప్రోగ్రెసివ్ రైతులను ప్రతి సోమవారం సన్మానించడం జరుగుతుందని పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ అన్నారు. స్పందన కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గం రాజుపాలెం మండలానికి చెందిన 2 ఉద్యాన రైతులను శాలువాలతో సత్కరించి ప్రశంస పత్రాలతో గౌరవించారు. సాధారణ విధానం లో 30 టన్నుల దిగుబడి వచ్చే బొప్పాయి పంటను రైస్డ్ బెడ్, డ్రిప్ విధానంతో 60 టన్నులకు పైగా దిగుబడి సాధించిన రాజుపాలెం మండలం వీరవల్లిపాయకు చెందిన పసుపులేటి వెంకటేశ్వర్లును, సాదారణ సాగు విధానం లో 15 టన్నుల దిగుబడి వచ్చే టమోటా పంటను డ్రిప్,ట్రేలిసింగ్ విధానంలో 40 టన్నుల దిగుబడి సాధించిన రాజుపాలెం రైతు చుక్కా శ్రీనులను కలెక్టర్ సత్కరిం చారు.

అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-నరసరావుపేట

కొంత కాలంగా గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న పట్టణానికి చెందిన యువకుడు ఎం.ప్రేమ్‌హర్షవర్ధన్‌కు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తక్షణ సాయంగా రూ.1 లక్ష చెక్కును అందజేశారు. హర్ష వర్ధన్ గుండె లో పేస్ మేకర్ అమర్చేందుకు వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అవ సరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు.సోమవారం కలెక్టరేట్ కార్యాలయం మీడియా సెంటర్ వద్ద ఈ చెక్కును బాధితుడికి అందజేశారు. కాగా, గత నెల 26వ తేదీన అనంతపురంలో జరిగిన జగనన్న వసతి దీవెన సభకు వెళ్ళిన ప్రేమ్ హర్షవర్ధన్స్, ముఖ్యమంత్రి జగన్ కలిసి తన అనారోగ్య సమస్య గురించి వివ రించి, తనను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు. దీనిపై స్పందించిన జగన్, బాధితుడిని ఆదుకోవాలని, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అతని వివరాలు పంపాలని పల్నాడు జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.

రీ సర్వే పనులను త్వరితగతిన చేయించాలి

ప్రజాశక్తి-నరసరావుపేట

పల్నాడు జిల్లాలో ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న పలు రకాల సంక్షేమ పథకాలు, రీ సర్వే పనులను జిల్లా అధికారులు త్వరిత గతిన పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆదేశించారు. జిల్లా అధికారులతో ప్రభుత్వ అంశాలపై అంతర్గత సమీక్ష, మండల అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ప్రభుత్వ పథకాల అమలు తీరును అడిగి తెలుసు కున్నారు. జిల్లాలో ఎన్.సి.డి. సర్వే, ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలు పూర్తి స్థాయిలో నిర్వహించాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 79 శాతం సర్వే పూర్తి చేశారని దానిని 90 శాతం వరకు తీసుకు వెళ్లాలని సూచించారు. నాడు- నేడు పనులు మే 30 నాటిక, మే నెల చివరికి నాటికి సరి హద్దు రాళ్ళను నాటడం పూర్తి చేయాలన్నారు. మే 5 నుంచి ప్రతి సచి వాలయం మండలాల్లో వాలంటీర్ లకు సన్మానాలను ఘనంగా నిర్వహించాలన్నారు.

సర్దార్ కాసు వెంగళరెడ్డికి నివాళి

ప్రజాశక్తి-రొంపిచర్ల

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జడ్పీ మాజీ ఛైర్మన్ సర్దార్ కాసు వెంగళరెడ్డి 43వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలోని వెంగళరెడ్డి విగ్రహానికి గ్రామ మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాసు వెంగళరెడ్డి జడ్పీ ఛైర్మన్ గా ఉమ్మడి గుంటూరు జిల్లాలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సరికొండ తిమ్మరాజు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్



జొన్నలగడ్డ శివకోటేశ్వరావు

ద్విచక్రవాహనం అదుపు తప్పిన ఘటనలో యువకుడు మృతి చెందిన ఘటన సత్తెనపల్లి మండలంధూళిపాళ్ళ సమీపంలోని భృగుబండ అడ్డరోడ్డు వద్ద ఆదివారం రాత్రి జరిగింది. ఈ ప్రమాదంలో ఫిరంగిపురం మండలం యర్రగుట్ల పాడుకు చెందిన జొన్నలగడ్డ శివకోటేశ్వరావు (24) మృతి చెందాడు. రాజుపాలెం మండలం వన్నాయ పాలెంలో స్నేహితుని వివాహానికి హాజరయ్యేందుకు యర్రగుట్లపాడు నుండి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మార్గమధ్యంలో ఈ ప్రమాదం జరిగింది. భృగుబండ అడ్డ రోడ్డు వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి పంట కాల్వలోకి దూసుకెళ్లింది. అతని తలకు బలంగా దెబ్బ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సత్తెనపల్లి రూరల్ పోలీసులు సం ఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు. మృతుడి తండ్రి జయరాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఘనంగా మేడే

ప్రజాశక్తి-నరసరావుపేట



మే డే సందర్భంగా సిపిఐ, ఎఐటియుసి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో పట్టణంలోని సిపిఐ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సోమవారం ర్యాలీ నిర్వహించారు. సిపిఐ, ఎఐటియుసి కార్యాలయాల వద్ద అరుణపతాకాలను సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబులు ఆవిష్కరించారు. అన్ని దేశాలలో కష్టించి పనిచేసే కార్మికులు,ఉద్యోగులు కష్టజీవులు మే డే వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటారని అన్నారు. సంపద సృష్టిలో కార్మికుల నైపుణ్యం, శ్రమశక్తి ముఖ్యమైనదన్నారు. కష్టపడి పని చేసినప్పటికీ శ్రమకు తగ్గ ఫలితం కోసం పోరాటాలు చేయాల్సి వస్తోందని అన్నారు. పెట్టుబడిదారీ వర్గాలు కార్మికుల హక్కులను కాలరాయాలని చూస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ, ఎఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, జిల్లా నాయకురాలు జె హెల్డా ఫ్లొరెన్స్ , నాయకులు హర్ష, షేక్ చిన్న జాన్ సైదా, యు.రాజు, పడాల కోటేశ్వరరావు, ఎస్.దేవి పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మండలంలోని పసుమర్రుకు చెందిన రోడ్డు ప్రమాద బాధితులకు జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా సోమవారం ఆర్థిక సాయాన్ని అందించారు. గత బుధవారం పసుమర్రు శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన అట్లూరి వెంకటరత్నం కుటుంబానికి రూ.10 వేలు, గాయపడిన షేక్ గౌస్య,షేక్ బాజీ, షేక్ అమీ నా, కాయల ధనలక్ష్మికి ఒక్కొక్కరికి రూ.5 వేలు, ఆపరేషన్ చేయించుకున్న షేక్ సుభానికి రూ.10 వేలు అందించారు.

పల్నాడు ఎస్పీని కలిసిన గురజాల డీఎస్పీ, సత్తెనపల్లి రూరల్ సిఐ





ప్రజాశక్తి-నరసరావుపేట

పల్నాడు జిల్లాకు బదిలీపై వచ్చి,ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన గురజాల డిఎస్పీ పల్లపు రాజు మరియు సత్తెనపల్లి రూరల్ సర్కిల్ సీఐగా సిహెచ్.కోటేశ్వర రావులు సోమవారం పల్నాడు జిల్లా ఎస్పీ వై. రవిశంకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చాలు అందజేశారు. సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని,ప్రజల రక్షణ మరియు భద్రత కొరకు కషి చేయాలని, శాంతి భద్రతల పరిరక్షణ కొరకు పాటుపడాలని ఎస్పీ వారికి సూచించారు.

'జగనాసుర అవినీతి నేర రాక్షసుడు' ప్రదర్శన

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అరాచక పాలన అద్దం పట్టే విధంగా పది తలలతో 'జగనాసుర అవినీతి నేర రాక్షసుడు' భారీ దిష్టిబొమ్మతో వినుకొండలోని తెలుగు దేశం పార్టీ కార్యా లయం వద్ద సోమవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వ హించారు. సీఎం జగన్ దిష్టిబొమ్మను ప్రదర్శన లో భాగం గా 10 తలల నరకాసురుడి పేరుతో ఫ్లెక్సీల ప్రదర్శన -10 తలల నరకాసురుడి ఘోరాలను నాయకులు వివ రించారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి కార్యదర్శి షమీం ఖాన్, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి నాగేశ్వరరావు, సీనియర్ న్యాయవాదులు పొట్లూరు సైదారావు మాట్లాడారు.

మురుగునీటి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక సాయి కార్తీక్ సిటీ సెంటర్ ముందు ఉన్న డ్రైనేజ్‌లో మురుగునీరు నిలిచిపోయిన సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కె రఫాని చెప్పారు. సోమవారం ఆ ప్రాంతాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ డ్రైనే జ్‌లో మురుగునీరు నిలిచిపోయిన కారణంగా 29 వార్డులోని కొన్ని ఇళ్లల్లోకి ఈనీరు చేరుతుండటంతో అక్కడ నివసించే వారు ఇబ్బందిపడుతున్నారని అన్నారు. సాయి కార్తిక్ సిటీ సెంటర్, రేణుకా పిల్లల హాస్పిటల్, బిర్యా బిర్యానీ పాయింట్ వద్ద డ్రైనేజ్‌లో చెత్త నిలిచిపోయి నందున ఆ పక్కనే వున్న లోతట్టు ప్రాంతాల వాసుల ఇళ్లల్లోకి మురుగు నీరు పోయి ఇబ్బం దులు పడుతున్నారన్నారు. ఈ విషయమై పూర్తి స్థాయిలో పరిశీలించి సమస్యను త్వం ˘లోనే పరిష్కరిస్తామని చెప్పారు. పరిశీలించిన వారిలో మాజీ సొసైటీ చైర్మన్ టి.బ్రహ్మ స్వాము లు, మున్సిపల్ డిఈ రమణ, కౌన్సిలర్ జె.సుబ్బా రావు ఉన్నారు.

జిఎంసి టిపిబిఒ సస్పెన్షన్

ప్రజాశక్తి-గుంటూరు

విదుల్లో నిర్లక్ష్యం వహించి, నిబంధనలకు విరుద్ధంగా నోటీసులు జారీ చేసిన టిపిబిఒ రసూల్‌ను విధుల నుండి సస్పెండ్ చేసినట్లు నగర కమిషనర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో నిర్మాణానికి సంబంధించి జిఎంసి ఉన్నతాధికారుల అనుమతి లేకుండా నోటీసులు జారీ చేయటమే కాకుండా, నోటీసు ప్రకారం గడువు వరకూ వేచి చూడకుండా ముందుగానే అధికారులు పూర్తి స్థాయిలో తొలగించారన్నారు. రసూల్‌ను సస్పెన్షన్ చేయటంతోపాటు ఏసిపి కాలేష, డిసిపి కోటయ్యకు షోకాజు నోటీసులు జారీ చేశారు.

బైపాస్ నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని బైపాస్ నిర్మాణాన్ని సోమవారం గురజాల శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి, పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోకాలంగా పిడుగురాళ్ల పట్టణానికి శాపంగా మారిన ట్రాఫిక్ సమస్యకు నేటి నుండి పరిష్కారం అవుతుందని దశాబ్దం కాలంగా పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్న బైపాస్ 90 శాతం మేరకు పూర్తయిందని అన్నారు. మిగిలిన 10 శాతం పనులు త్వరలోనే పూర్తవుతాయని చెప్పారు. పట్టణ శివారు ప్రాంతంలోని ఖలీల్ రెస్టారెంట్ నుండి ప్రస్తుతానికి ట్రాఫిక్ బైపాస్ పైకి మళ్లించి పోలీస్ స్టేషన్ దగ్గర్నుండి పట్టణంలోకి వచ్చేలా ఏర్పాటు చేశామని, ఇకపై భారీ వాహనాలు పట్టణంలో పగలు సమయంలో అనుమతి ఇవ్వరని అన్నారు. ఎస్పీ మాట్లాడుతూ పిడుగురాళ్ల పట్టణంలో ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు డివైడర్లు వద్ద బారిగేట్లు ఏర్పాటు చేశామని అన్నారు.

నీలి నింగిలో ఎర్రజెండా రెపరెపలు

పల్నాడు జిల్లా వ్యాప్తంగా మేడే

ఎన్నోపోరాటాలు ప్రాణ త్యాగాల ద్వారా కార్మికులకు హక్కులు, 8 గంటల పనివిధానం అమలులోకి వచ్చాయని కార్మిక సంఘం నాయకులు తెలిపారు. అయితే కార్మికులను మళ్లీ బానిసలుగా మార్చేలా కేంద్రంలోని బిజెపి నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చిందని చెప్పారు. ఈ నేపథ్యంలో కార్మికులంతా మేడే స్ఫూర్తితో ఐక్యంగా పోరాడి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా వివిధ ప్రాంతాల్లోని వివిధ రంగాల కార్మికులు సోమవారం ఎర్రజెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మేడే నేపథ్యం, దాని ప్రాముఖ్యతను వివరించారు. భవిష్యత్‌లో కార్మికవర్గం నెరవేర్చాల్సిన కర్తవ్యాలను ఉద్ఘాటించారు.


నరసరావుపేట


మాచర్ల


వినుకొండ


పిడుగురాళ్ల

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ఆర్‌టిసి గ్యారేజీ వద్ద సిఐటియు, ఎస్‌డబ్ల్యూఎఫ్ జెండాలను సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్, జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్‌కుమార్ ఆవిష్కరించారు. పల్నాడు విజ్ఞాన కేంద్రంలో, ఏకే గోపాల్‌రావు చౌక్ వద్ద జెండాలను సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ ఎగురవేశారు. ఎల్‌ఐసి కార్యాలయ ప్రాంగణంలో జెండాను బ్రాంచ్ మేనేజర్ జాన్‌విక్టర్ ఎగురవేశారు. ముజఫర్ అహ్మద్ మాట్లాడారు. షేక్ నబీ బాజీ, నాయకులు సిలార్ మసూద్, డి.శివకుమారి, జి.మల్లీశ్వరి, మస్తాన్‌వలి, రామారావు, కోటేశ్వరరావు, కె.రామారావు, సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు. మార్కెట్ యార్డు వద్ద జెండాను ముఠా అధ్యక్షులు ఎన్.కోటిరెడ్డి, కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామారావు ఎగురవేశారు. ఏరియా ఆస్పత్రి, మున్సిపల్, అంగన్వాడీ ప్రాజెక్టు కార్యాలయం, మల్లమ్మ సెంటర్‌లో జెండాలను ఎగురవేయగా ఎవికె దుర్గారావు, డి.శివకుమారి, ప్రసాద్, నవీన్, సాల్మన్, మల్లయ్య, యోహాన్, రమేష్, మెటిల్డాదేవి, జి.మల్లీశ్వరి, నిర్మలా, మాధవి, కె.సురేష్, ఫ్రాంకీస్ పాల్గొన్నారు. మాచర్ల పట్టణంలోని పలు కూడళ్లు, దుర్గి, వెల్దుర్తి, నాగార్జునసాగర్‌లలో సిఐటియు ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేశారు. సిఐటియు కార్యాలయంలో సభ నిర్వహించగా పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ మాట్లాడారు. నాయకులు బి.మహేష్, వై.సురేష్, ఎన్.లక్ష్మయ్య, వెంకట్రావు, రమణ కుమారి, రాజు, ఆదిత్య, చరణ్ పాల్గొన్నారు. సత్తెనపల్లి పట్టణంలోని సిపిఎం కార్యాలయం వద్ద జెండాను సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య, పాత బస్టాండ్ సెంటర్లో జెండాను పిన్నమనేని పాములయ్య, మున్సిపల్ కార్యాలయం వద్ద సిపిఎం పట్టణ క్యాదర్శి డి.విమల, సిఐటియు కార్యాలయం వద్ద ఆర్.పురుషోత్తం ఎర్ర జెండాలను ఎగురవేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో లక్కరాజుగార్లపాడు సెంటర్లో జెండాను సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎ.ప్రసాదరావు, గ్రోమోర్ సెంటర్లో సీనియర్ మేస్త్రి తలుపుల సదానందరావు, లక్మీటాకీస్ సెంటర్లో షేక్ సుభానీ, ఐదులాంతర్ల సెంటర్లో కొండలు, వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద ముఠా అధ్యక్షులు డేవిడ్ రాజు ఎగురవేశారు, 19వ వార్డుల్లో పంతంగి ప్రభాకర్, 20వ వార్డులో సిపిఎం నాయకులు ఎం.జగన్నాథరావు, నాగన్న కుంటలో షేక్ ఖాసిం,1వ వార్డులో ఫణిదం సొసైటీ అధ్యక్షులు కె.శివదుర్గారావు, 3వ వార్డులో సిపిఎం శాఖా కార్యదర్శి ఉమామహేశ్వరరావు, 28వార్డులో షేక్ సాయిబా, రైల్వేస్టేషన్ వద్ద ఆటో యూనియన్ నాయకులు ఎం.హరిపోతురాజు జెండాలను ఆవిష్కరించారు. ఫణిదంలో సిపిఎం సీనియర్ నాయకులు షేక్ హుస్సేన్ షా, రెంటపాళ్లలో సీనియర్ మేస్త్రి పెద్దమీరా జెండాలను ఎగురవేశారు. సిపిఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేశారు. వైసిపి కార్యాలయం వద్ద జెండాను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఎగురవేశారు. పెట్టుబడి దారులు చేస్తున్న శ్రమదోపిడీకి వ్యతిరేకంగా ప్రపంచ కార్మికులు అనేక పోరాటాలు, బలిదానాలు చేసి హక్కులు సాధించుకున్నారని చెప్పారు. 8 గంటల పనివిధానం అందులో భాగమన్నారు. వల్లెం నరసింహారావు, ఎన్.రాజనారాయణ పాల్గొన్నారు. వినుకొండలో పల్నాడు రోడ్‌లోని సిపిఎం కార్యాలయంపైన జెండాను ఆ పార్టీ పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, కార్యాలయం వద్ద జెండాను సీనియర్ నాయకులు, బి.కొండయ్య మాస్టారు, సిఐటియు కార్యాయం వద్ద జెండాను ఎ.ఆంజనేయులు ఎగురవేశారు. విఠంరాజుపల్లి సెంటర్లోని గుంజరి ఏసు స్మారక స్తూపం వద్ద జెండాను కె.హనుమంత్‌రెడ్డి ఎగురవేశారు. దాల్ మిల్లులు, మాస్టిన్ కాలనీ, ఎల్‌ఐసి, విద్యుత్ కార్యాలయం, వెన్నుపూస కాలనీ సుందరయ్య నగర్‌లో జెండాలను ఎగురవేశారు. కె.హనుమంతరెడ్డి, బి.కోటేశ్వరరావు, బి.కోటయ్య, కె.శివరామకృష్ణ, నాసర్ బి, రంజాన్ బి, నరసయ్య, ఎం.తిరుమల లక్ష్మి పాల్గొన్నారు. సిపిఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో పలుచోట్ల జెండాలను ఆవిష్కరించగా సిపిఐ పల్నాడు జిలాక్ల కార్యదర్శి మారుతీ వరప్రసాద్ మాట్లాడారు. సుందరయ్య జయంతి సందర్భంగా పట్టణంలోని పుతుంబాక వెంకటపతి భవన్‌లో సభ నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి సిపిఎం నాయకులు కె.శివరామకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీనియర్ నాయకులు కొండయ్య మాస్టారు మాట్లాడారు. యడ్లపాడు పోపూరి రామారావు విజ్ఞాన కేంద్రం వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎర్రజెండాను సిపిఎం సీనియర్ నాయకులు పి.సుబ్బారావు ఎగురువేశారు. కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ మాట్లాడారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వరకూ ప్రధాన రహదారిలో ప్రదర్శన చేశారు. రెవెన్యూ కూడలిలో జెండాను ఆవిష్కరించారు. కె.వెంకటరావు, ఆర్.ఆంజనేయులు, సోమయ్య, మస్తాన్‌వలి, కె.రోశయ్య, టి.కోటేశ్వరావు పాల్గొన్నారు. దాచేపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేయగా సిఐటియు నాయకులు ఆంజనేయరాజు మాట్లాడారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు కె.సాయికుమార్, కార్మికులు సైదులు, సాంబశివరావు, మున్సిపల్


నాదెండ్ల


చిలకలూరిపేట


రెంటచింతల


కారంపూడి


దాచేపల్లి


అమరావతి

కార్మికులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మేడే రోజునా కార్మికులతో పారిశుధ్య పనులు చేయిస్తుండంతో అధికారులతో నాయకులు మాట్లాడి పని నుండి పంపించారు. చిలకలూరిపేట మున్సిపల్ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేశారు. సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో జెండాను యోహాన్, భాస్కర్ సెంటర్లో, కళామందిర్ సెంటర్లో, సిఐటియు కార్యాలయం, అడ్డరోడ్డు రిక్షా సెంటర్ వద్ద జెండాలను ఎగురవేశారు. నాగరాజు, రాజుకుమార్, హరిబాబు, జె.రాజశేఖర్, ఎం.విల్సన్, ఎస్.బాబు, కోటానాయక్, పి.రాజు, కె.రోశయ్య, షేక్ సుభానిబాజీ, మస్తాన్‌వలి, చిన్నకుమార్, కోటయ్య, బి.కోటానాయక్, ఆంజనేయులు, బ్రహ్మం, కోటేశ్వరరావు, ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 800 మందికి భోజనం ఏర్పాటు చేశారు. కారెంపూడి శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీలో జెండాను ఎగురవేశారు. ఫ్యాక్టరీ జిఎం పి.సైదిరెడ్డి మాట్లాడారు. ఎజిఎం పి.బాలమురళీకృష్ణ, సిఎస్ఒ బి.సత్యలింగమూర్తి పాల్గొన్నారు. ముప్పాళ్ల, నార్నెపాడు, మాదలలో జెండాలను ఎగురవేశారు. సిపిఎం మండల కార్యదర్శి జి.బాలకృష్ణ మాట్లాడారు. అమరలింగేశ్వరరావు, సుభాని, జాలయ్య, సాంబశివరావు, సైదాఖాన్, ఎన్.సాంబశివరావు, ప్రభాకర్ పాల్గొన్నారు. నకరికల్లు, చేజర్ల, జిల్లాపేట తండాలో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో జెండాలను ఎగుర వేశారు. జి.పిచ్చారావు, ఇ.లక్ష్మారెడ్డి, యాకోబు, వెంకటరమణ, మునీరు, బి.ఆంజనేయులు, ఏసోబు, బెనహర్, జోజి, బి.రామాంజనేయులు పాల్గొన్నారు. **పిడుగురాళ్ల** పట్టణంలోని సున్నం, మున్సిపల్, సివిల్ సప్లయిస్, యార్డు ముఠా కార్మికులు, ఆటో వర్కర్స్, రిక్షా, రైస్ మిల్ కార్మికులు, వ్యవసాయ కార్మికులు పలుచోట్ల జెండాలను ఆవిష్కరించారు. సిఐటియు నాయకులు ఎ.గోపాలరావు మాట్లాడారు. మాచర్ల బస్టాండ్ బ్యాంక్ సెంటర్ వద్ద ఆటో పాయింట్ల వద్ద సంపత్ వెంకటకృష్ణ అధ్యక్షతన బహిరంగ సభలు నిర్వహించగా గోపాలరావు, ఇతర కార్మిక నాయకులు మాట్లాడారు. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు, గిరిబాబు, బి.కొండలు, భాస్కరరావు, కొండలు, ప్రతాప్, ఐ.శ్రీను, నాగూల్‌మీరా, మోహన్‌రావు, పి.చిన్న, జి.సామేలు, వీరబ్రహ్మాచారి, శీను, సాంబ, యాకోబు, బి.తిరుపతయ్య, షేక్ బాబు, పుల్లయ్య, రాఘవులు, బి.వెంకటేశ్వర్లు, బి.నాగేశ్వరరావు, కె.నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. క్రోసూరు, ఊటుకూరు, పెరికపాడు, నాగవరం తాళ్లూరు, ఉయ్యందన, ఎర్రబాలెం గ్రామాల్లో సిఐటియు, భవన నిర్మాణ కార్మిక సంఘం, సిపిఎం ఆధ్వర్యంలో ఎర్రజెండాలను ఎగరేశారు. సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు జి.రవిబాబు మాట్లాడారు. టి.హనుమంతరావు, జి.మహేష్, యు.మురళి, కె.మల్లికార్జునరావు, బి.ఏడుకొండలు, ఎం.పౌలు, ఎ.ఆంజనేయులు, ఎ.వెంకటేశ్వర్లు, ఎ.బాలయ్య, ఎస్.మోహన్ రావు, జి.నాగరాజు, జె.బాబూరావు, మస్తాన్ వలి, యేసయ్య, డి.ఇశ్రాయేలు, ముస్తఫా, హుస్సేన్, ఎ.వెంకటఅప్పారావు, టి.చుక్కయ్య పాల్గొన్నారు. రెంటచింతల మండలంలోని పలుచోట్ల నాపరాయి కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ఎర్రజెండాలను ఎగురువేశారు. సిపిఎం మండల కార్యదర్శి టి.నాగేశ్వరరావు, బి.మరియదాసు సిపిఐ మండల కార్యదర్శి రంగనాయకులు, ఎం.సామేలు పాల్గొన్నారు.


సత్తెనపల్లి


యడ్లపాడు


రాజుపాలెం


క్రోసూరు

రాజుపాలెంలోని సిఐటియు కార్యాలయం వద్ద జెండాను సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.లక్ష్మిశ్వరరెడ్డి ఎగురవేశారు. మండల కార్యదర్శి ఎం.పిచ్చిరెడ్డి, పి.వెంకటేశ్వర్లు, వెంకటప్పయ్య, సాంబశివరావు నాయక్ పాల్గొన్నారు. నాదెండ్ల పిహెచ్‌సి వద్ద సిఐటియు జెండాను ఆవిష్కరించగా కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి వై.రాధాకృష్ణ, టి.కోటేశ్వరరావు, అమరమ్మ, జగన్నాథమ్మ, డాక్టర్, ఎఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు. రొంపిచర్ల చెరువు కట్ట సెంటర్ల వద్ద జెండాను కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామారావు ఎగురవేశారు. సిఐటియు నాయకులు ఎస్.వెంకటేశ్వరరాజు మాట్లాడారు. నూజెండ్ల బస్టాండ్ సెంటర్లో సిపిఎం, సిపిఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేశారు. సీతారామయ్య, సత్యనారాయణ, ఆశీర్వాదం సలోమి, పద్మ, పవన్ కుమార్ పాల్గొన్నారు. అమరావతిలో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో జెండాలు ఎగురవేశారు. సిపిఎం మండల కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడారు. ఎం.సుబ్రహ్మణ్యం, మోహిదీన్‌వలి, నాగుల్ మీరా, కరీముల్లా, రఫీ, సతీష్, కృష్ణ పాల్గొన్నారు.


ముప్పాళ్ల


నకరికల్లు


రొంపిచర్ల



ప్రజాశక్తి - నరసరావుపేట : కార్మిక చట్టం, హక్కుల గురించి ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. మేడే సందర్భంగా కలెక్టర్‌ను వివిధ కార్మిక సంఘాల నాయకులు సోమవారం కలిశారు. జిల్లా అభివృద్ధికి చేస్తున్న కృషిని అభినందిస్తూ సత్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ హక్కులు ఎంత ముఖ్యమో, భాధ్యతలూ అంతే ముఖ్యమని చెప్పారు. అనంతరం వివిధ యూనియన్ల నాయకులు కె..రాంబాబు, సిలార్ మసూద్, బాలాస్వామి రెడ్డి, బంగారయ్య, నారాయణను కార్మిక శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్, జిల్లా కార్మిక శాఖ అసిస్టెంట్ అధికారి ధనలక్ష్మీ సత్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరి ఇ.ఏడుకొండలు, మండల లీగల్ సెల్ అధారిటి సభ్యులు శరత్‌బాబు, ఎ.ఏడుకొండలు, బ్లెస్సి డేవిడ్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి - మాచర్ల : సిఐటియు కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించగా సీనియర్ న్యాయవాది జి.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి ఎన్.శారద మాట్లాడుతూ మేనే నేపథ్యాన్ని వివరించారు. పోరాటాల ద్వారా వచ్చిన హక్కులపై కార్మికులు అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలకు ప్రత్యేక చట్టాలు న్నాయని, రాత్రి 7 గంటల తర్వాత వారితో పని చేయించడానికి వీల్లేదని తెలిపారు. హక్కులకు భంగం వాటిల్లితే న్యాయస్థానాలను ఆశ్రయించాలని సూచించారు. సీనియర్ న్యాయవాది కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు ప్రాణాలను పణంగా పెట్టి సాధించిన హక్కులను నేడు అమలు చేయడం లేదని, వాటి కోసం కార్మికులు ఐక్య ఉద్యమాలు చేయాలని చెప్పారు. ఇదిలా ఉండగా మేడే సందర్భంగా సిఐటియు, ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీల్లో విజేతలైన బహుమతులను న్యామూర్తి ప్రదానం చేశారు. న్యాయవాదులు ఎన్.శ్రీనివాస్ రామ్ నాయక్, సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్, నాయకులు బి.మహేష్, సురేష్ పాల్గొన్నారు.

వాడవాడల ఎర్రజెండాల రెపరెపలు

మేడే స్ఫూర్తితో మతోన్మాద శక్తులపై పోరుకు నాయకుల పిలుపు

ప్రజాశక్తి-తాడేపల్లి :మేడే స్ఫూర్తితో దేశంలో పెచ్చురిల్లిపోతున్న మతోన్మాద శక్తులపై పోరుసల్పాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా తాడేపల్లిలోని నులకపేట ఎమ్మెల రామయ్య కాలనీలో ఆయన అరుణ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. దోపిడి లేని సమాజం కోసం పని చేయడానికి పుచ్చలపల్లి సుందరయ్య జయంతి సందర్భంగా కార్యకర్తలు అకుంఠిత దీక్షతో పని చేయాలని కోరారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు దేశంలో ప్రమాదకరంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మి కారుచౌకగా కార్పొరేట్లకు దారాదత్తం చేస్తుందని మండిపడ్డారు. ఆదానీ, అంబానీ లాంటి వ్యక్తులు శత కోటీశ్వరులు అవుతుంటే పేదలు మరింత పేదలుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, నాయకులు వేముల దుర్గారావు, ఎ.శౌరిబస్తులం, ఎ.శాస్త్రి, డి.చినదుర్గారావు, డి.యేషయ్య, ఎం.తులసమ్మ పాల్గొన్నారు. రామయ్య కాలనీ, శివదుర్గాపురం, ప్రెస్‌కాలని, ఎర్రగడ్డ, నులకపేట, ప్రకాష్‌నగర్ సెంటర్లలో బైక్ ర్యాలీ నిర్వహించారు. తాడేపల్లి సెంటర్‌లో బైక్ ర్యాలీ నిర్వహించారు. బోసుబొమ్మ సెంటర్, మున్సిపల్ కార్యాలయం, రన్నింగ్ రూమ్ సెంటర్, ముగ్గురోడ్డు, సంజీవయ్యనగర్, కెఎల్‌రావు కాలనీ, సీతానగరం, కొత్తూరు, క్రిష్టియన్‌పేట, అమరారెడ్డినగర్‌లలో అరుణ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గాదె సుబ్బారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిఎన్‌ఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు గాదె సుబ్బారెడ్డి, పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, సోలా ముత్యాలరావు, డివి భాస్కరరెడ్డి, ఎం.శ్రీనివాసరెడ్డి, వై.బర్నబస్, ఎల్.ఆచారి, ఐ.ఇస్సాక్, కట్టా మేరి, దర్శనపు విజయబాబు, టి.నాగేశ్వరరావు, ఫిరోజ్, అయుబ్‌సెట్, బత్తుల రామారావు, ఐ.శ్రీను తదితరులు పాల్గొన్నారు. సుందరయ్య నగర్‌లో మేడే ఘనంగా నిర్వహించారు. పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.గడ్డెన్న, కె.కరుణాక రరావు, రామారావు, పి.గిరిజ, పి.రామచంద్రరావు, క.ప్రభాకరరావు, సిహెచ్.భుజంగరావు, పాల్గొన్నారు. ఉండవల్లిలో మేడే నిర్వహించారు. గ్రామంలోని సుందరయ్య చౌక్‌లో అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.భాస్కరయ్య, రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి, నాయకులు వి.వెంకటేశ్వరరావు, ఈమని రామారావు, సిహెచ్.సుందరరావు, పాల్గొన్నారు. ప్రగతిశీల కార్మిక సమైక్య ఆధ్వర్యంలో నులకపేట ఆటో వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి బి.కొండారెడ్డి మేడే వేడుకలు ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. పోలకంపాడులో టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో నిర్వహించారు. పిడబ్ల్యుడి వర్కుషాపు బోటుయార్డు సెక్షన్‌లో మేడే సందర్భంగా సిఐటియ పతాకాన్ని యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆర్‌వి రాఘవయ్య ఆవిష్కరించారు. **ప్రజాశక్తి -పెదకాకాని** :ఎనిమిది గంటల పనిదినం కోసం మహోత్తర పోరాటం మేడేగా ప్రసిద్ధికి ఎక్కిందని, ఆ తరువాత ప్రపంచదేశాల్లో కార్మికవర్గం ఎనిమిది గంటల పనిదినాన్ని పోరాటాల ద్వారా సాధించుకున్నారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ తెలిపారు. పెదకాకాని పంచాయతీ కార్యాలయం, సెంటర్‌లో మేడే జెండాను ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి ఆదిలక్ష్మి, సిఐటియు మండలం అధ్యక్షులు కె కొండలు ఆవిష్కరించారు. సుందరయ్య కాలనీలో వై నేతాజీ, శంకర్ కంటి హాస్పిటల్ ఆటో స్టాండ్ వద్ద, ఉప్పలపాడు పంచాయతీ కార్యాలయం వద్ద జెండాలు ఎగురవేశారు. ఈసందర్భంగా నేతాజీ మాట్లాడుతు . గ్రీన్ అంబాసిడర్‌లకు రూ.6వేలు మాత్రమే ఇస్తున్నారని, ఉద్యోగ భద్రత లేదని, అంగన్వాడీ, ఆశ, మిడ్డేమీల్, విఎఒ కార్మికులకు కనీస ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు నన్నపనేని శివాజీ, కె గోపి, శేషగిరిరావు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. నంబూరులో మాకిరెడ్డి పెదసాంబిరెడ్డి స్మరిస్తూ ఆయన ఇంటి వద్ద మనుమడు బొంతు జయశంకరరెడ్డి ఆద్వర్యంలో మేడే జండా ఆవిష్కరించారు. **ప్రజాశక్తి -మంగళగిరి రూరల్ :** కార్మిక హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని, ఈ హక్కులను కాపాడుకునేందుకు కార్మిక వర్గం మే డే స్ఫూర్తితో సంఘటితంగా ఉద్యమించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు పిలుపునిచ్చారు . మండలం లోని చినకాకాని గ్రామంలో పలు చోట్ల సిపిఎం మరియు సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు గండికోట బాబు వరప్రసాద్, కాజా శంకర రావు, వట్రం పూర్ణయ్య, మల్లవరపు నరసింహా రావు, ఎంపీటీసీ సభ్యులు కుక్కమళ్ళ శ్రీనివాసరావు పాల్గొన్నారు. మండలంలోని ఖాజా గ్రామంలో ఆరు సెంటర్లలో కార్మిక జెండాలను ఆవిష్కరించారు. పలుచోట్ల కోలాటాలను ప్రదర్శించారు. వివిధ సెంటర్లలో చెన్నం వెంకట్రామయ్య, భూనం రామారావు, తాడిబోయిన నాగేశ్వరరావు, ఎన్ వీర కుమారి, కుక్కమల్ల ఏసోబు, మేడా శివయ్య, పోతురాజు మస్తానమ్మ లు జండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు భీమిరెడ్డి కోటేశ్వరి మాజీ ఎంపీటీసీ సభ్యులు ఈదా ప్రతాపరెడ్డి, తమ్మా ప్రసాద్ రెడ్డి, ఆళ్ల సాంబిరెడ్డి, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆత్మకూరు సెంటర్‌లో, నిమ్మగడ్డ రామ్మోహన్ రావు నగర్‌లో కార్మిక సంఘం జెండాలను చేనేత కార్మిక సంఘం నాయకులు చిట్టేల సీతారామాంజనేయులు, సీనియర్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పులివర్తి ప్రసాదు ఆవిష్కరించారు.ఈ సంద్భంగా నాయకులు ఉద్దంటి దుర్గారావు ప్రసంగించారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మొసలి పకీరయ్య, పండల ప్రసాదు, వల్లభాపురపు సాంబశివరావు, చిట్టేల జనార్ధనరావు, కాండ్రు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - ప్రత్తిపాడు :** మండలంలోని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్మికులు, వంగిపురం, బోయపాలెం, కోండ్రుపాడు ఆటోస్టాండ్, బస్టాండ్‌ల వద్ద టాటా ఎసి వర్కర్స్ ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభల్లో సిఐటియు జిల్లా కార్యదర్శి బి లక్ష్మణరావు, సిఐటియు నాయకులు చెల్లి రమేష్, కె ఆదినారాయణ, గాలి నాగరాజు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - మంగళగిరి :**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు వలన కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని, పాలకవర్గాల దోపిడీపై కార్మికులు సంఘటితమై మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగాయ్య పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా మంగళగిరి పట్టణంలో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో 34 సెంటర్లో సిపిఎం, సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. తొలుత సిపిఎం కార్యాలయం నుండి ప్రదర్శన ప్రారంభమైంది. అక్కడనుండి సిపిఎం, సిఐటియు, భవన నిర్మాణ కార్మిక సంఘం పథకాలను ఆవిష్కరించి, ర్యాలీగా బయలుదేరి గౌతమ్ బుద్ధ రోడ్డు మీదగా ఇరువైపులా పతాకాలను ఆవిష్కరిస్తూ ఎయిమ్స్ సెంటర్ కు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించారు. అక్కడి నుండి ర్యాలీగా మెయిన్ బజార్ మీదగా పూల మార్కెట్ సెంటర్ వరకు జరిగింది. అక్కడ జరిగిన సభకు సిఐటియు నాయకులు వివి జవహర్లాల్ అధ్యక్షతన సభ నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, సిఐటియు నాయకులు టి శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు. **ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్** :ఎంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలో మే డే సందర్భంగా సిఐటియు జెండాను సిపిఎం నాయకులు జొన్నా శివశంకర్, వడ్డేశ్వరం సెంటర్ ఆటోస్టాండ్ వద్ద జెండాను నాయకులు ఎస్‌కె రహంతు ఆవిష్కరించారు. కొలనుకొండలో వినాయకుడి గుడి సెంటర్‌లో, జాతీయ రహదారి వద్ద ఉన్న సిమెంట్ ముఠావర్కర్స్ జెండాలను నాయకులు జొన్నా శివశంకర్, ఆటోవర్కర్స్ యూనియన్ జెండాను నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో శాఖ కార్యదర్శి కాట్రగడ్డ శివన్నారాయణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. గుండిమెడలో నాలుగు ప్రాంతాల్లో సిఐటియు, సిపిఎం జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు బత్తుల సంసోను, పల్లె కృష్ణ, జెట్టి రాంబాబు పాల్గొన్నారు. మెల్లంపూడిలో సిఐటియు నాయకులు కంచర్ల సాంబశివరావు, కుంచనపల్లి జాతీయరహదారి వద్ద ఆటోవర్కర్స్ యూనియన్ జెండాను సిపిఎం శాఖ కార్యదర్శి అమ్మిశెట్టి రంగారావు ఆవిష్కరించారు. **ప్రజాశక్తి - తుళ్లూరు :** రాజధాని అమరావతిలో ఘనంగా మేడే వేడుకల సందర్భంగా రాజధాని అమరావతిలో సచివాలయం వద్ద సిఐటియు నాయకులు కూచిపూడి గ్రేస్, హైకోర్టు వద్ద భూలక్ష్మి, విట్ యూనివర్శిటీ ఆటో స్టాండ్ వద్ద అశోక్, తుళ్లూరు లైబ్రరీ సెంటర్ వద్ద జె నరేంద్ర, తుళ్లూరులోని ప్రజాసంఘాల కార్యాలయం వద్ద ఎం రవి, మందడంలో గడ్డం కృష్ణ జెండాలను ఆవిష్కరించారు. తుళ్లూరు లైబ్రరీ సెంటర్ వద్ద సిఐటియు నాయకులు బాబురావు అధ్యక్షతన సభలో సిఐటియు రాజధాని డివిజన్ నాయకులు ఎం రవి, ఎం భాగ్యరాజు ప్రసంగించారు. **ప్రజాశక్తి-తెనాలి :** స్థానిక ఆర్టీసి బస్టాండ్ వద్ద గుర్రం జాషువా ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో సిఐటియూ సీనియర్ నాయకులు ములకా శివసాంబిరెడ్డి కార్మిక జండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈపూరు ప్రసాద్, మానుకొండ యాకోబు, మేకల ప్రసాద్, జ్యోతికుమార్, కడియాల శ్రీను పాల్గొన్నారు.

దుగ్గిరాల : దుగ్గిరాల రైలు పేట పసుపు ముఠా కార్మికుల విశ్రాంతి భవనం వద్ద సిఐటియు జెండాను రిక్షా కార్మికులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి జెట్టి బాలరాజు, సిఐటియు నాయకులు జి శ్రీనివాసరావు, ప్రసాద్‌నారాయణ ప్రసంగించారు. మంచికలపూడి, చిలువూరు, తుమ్మపూడి సుందరయ్య గ్రంథాలయం వద్ద, పుతుంబాక వెంకటపతి స్థూపం వద్ద జెండాలను ఆవిష్కరించారు.

ప్రజాశక్తి - మేడికొండూరు:మేడికొండూరు, పేరేచర్ల పంచాయతీ కార్యాలయం, బస్టాండ్ సెంటర్, ఆయిల్‌మిల్ కంపెనీ వద్ద సిపిఎం, సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యకాస జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, నాయకులు షేక్ బాషా, షేక్ సాదిక్, బొట్ల రామకృష్ణ తదితరులు ప్రసంగించారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు : పెదనందిపాడు మండలం లోని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్మికులు, కారు, ఆటో స్టాండ్ల యూనియన్ల ఆధ్వర్యంలో సిఐటియు జెండాలు, సిపిఎం జండాలనే మేడే సందర్భంగా పెదనందిపాడు, నాగులపాడు, పాలపర్రు, వరగాని గ్రామాలలో ఎగురవేశారు. పెదనంపాడులో సిఐటియు జిల్లా నాయకులు కాకుమాను నాగేశ్వరరావు, కాకుమానులో సిపిఎం జిల్లా నాయకులు బైరగాని శ్రీనివాసరావు ప్రసంగిం చారు. కార్యక్రమంలో నాయకులు డి రమేష్‌బాబు, మద్దన వెంకటేశ్వర్లు, నరిశెట్టి ఆచారి,కుర్ర హరిబాబు, దేవిరెడ్డి జయశంకర్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కొల్లిపర** :కొల్లిపర పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయితీ కార్మికుడు సుందర్రావు సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించాడు. ఈ సందర్భంగా సిపిఎం, సిఐటియు నాయకులు ములకా శివసాంబిరెడ్డి, జయప్రద, కోట చంద్రశేఖర్‌రావు ప్రసంగించారు.**ప్రజాశక్తి - తాడికొండ** :తాడికొండలో రైతు సంఘం నాయకులు కనగాల పూర్ణచంద్రరావు, చింతల భాస్కరరావు, బాణావత్ భద్రయ్య, ఆరుమాళ్ల ఆనందరావు ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించారు. **ఫిరంగిపురం :** మండలంలో పొనుగుపాడు, ఫిరంగిపురం, వేములూరుపాడు, గ్రామపంచాయతీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో పతాకావిష్కరణలు నిర్వహించారు. కార్యక్రమాలలో సిఐటియు, సిపిఎం మండల కార్యదర్శి ఎస్‌ఎం వలి ప్రసంగించారు.

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్ :పొన్నూరులో జెండా ఆవిష్కరణలో పొన్నూరు సిఐటియు మండల కార్యదర్శి నిమ్మకూరు రమేష్ బాబు మాట్లాడారు. జిబిసి రోడ్డులోని జెండా చెట్టు వద్ద ఆటోనగర్ మాజీ అధ్యక్షుడు ఉస్మాన్ మేస్త్రి ఆధ్వర్యంలో మేడే నిర్వహించారు.


తాడేపల్లి రూరల్‌లో


తుళ్లూరులో


సచివాలయం వద్ద


తాడికొండలో


తాడేపల్లిలో


తెనాలిలో


దుగ్గిరాల



కొల్లిపరలో


మేడికొండూరులో


చినకాకానిలో


ఆత్మకూరులో


మంగళగిరిలో


పెదకాకానిలో


కాకుమానులో


ప్రత్తిపాడులో



అంకితభావంతో పనిచేయాలని ప్రమాణం చేయిస్తున్న కలెక్టర్ తదితరులు

కలెక్టరేట్‌లో స్పందనకు 56 వినతులు

ప్రజాశక్తి-నరసరావుపేట

సమస్యల పరిష్కారం కోసం వ్యయ ప్రయా సాల కోర్చి నమ్మకంతో వచ్చిన అర్జీదారుల సమస్యలు పరిష్కరించాలని, అంకితభావంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పర ష్కార వేదిక (స్పందన) కార్యక్రమం జరిగింది. తొలుత జిల్లాకు చెందిన జిల్లా అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయిం చారు. అనంతరం కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్య కుటుంబ సం క్షేమ శాఖ రక్తహీనతలో హిమోగ్లోబిన్ శాతం పరీక్షలను ఏర్పా టు చేయగా, కలెక్టర్, ఇతర శాఖల జిల్లా అధికారులు పరీ క్షలు చేయించుకున్నారు. అనంతరం ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు.జిల్లా వ్యాప్తంగా 56 వినతులను ప్రజల నుంచి స్వీకరించారు. వచ్చిన ఫిర్యాదులను జిల్లా కలె క్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, డిఆర్ ఒ వినా యకంలు జిల్లా అధికారులకు పంపి వెంటనే పరి ష్కరిం చాలని ఆదేశించారు.

పొలంలోకి వెళ్లనీయడం లేదు



మండల కేంద్రం ఈపూరులో తనకు వారసత్వంగా వచ్చిన 12 ఎకరాల పొలం లోకి వెళ్లనీయకుండా అడ్డుకోవడంతో, తన పొలం బీడు పడిందని వినుకొండకు చెందిన పొనుగోటి లక్ష్మీ ఫిర్యాదు చేశారు. తనను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశ్యంతో సమీ ప పొలాల రైతులు కొందరు రోడ్డును పొలంలోకి కలుపు కొని, అధికార పార్టీ అండదండలతో రెవిన్యూ అధికారులతో కుమ్మక్కై తనను ఇబ్బంది పెడు తున్నారని ఈపూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

తండ్రి పెన్షన్ మాకు వచ్చేలా చూడాలి



ప్రభుత్వ ఉద్యోగం చేసున్న తన తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా, తన తల్లికి పింఛన్ వచ్చేదని, ఆమె కూడా చని పోయిందని, ఆ పెన్షన్ తనకు మంజూరు చేయింది ఆదు కోవాలని అమరావతి మండలానికి చెందిన పలుకూరి సుజాత కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. కొన్నేళ్ల క్రితం భర్త చనిపోగా వికలాంగురాలైన కుమార్తెతో తన తల్లి వద్ద ఉం టున్నానని, ఈ క్రమంలో తల్లి చనిపోయిందని, జీవించేం దుకు ఎటువంటి ఆధారం లేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నట్లు తెలిపారు.

ప్రభుత్వ వైద్యశాలలో వసతుల కల్పించండి



ప్రభుత్వ వైద్యశాలలో వసతుల కల్పన, శ్రీనివాస గిరిజన కాలనీ మంచి నీటి ఏర్పాటు, టిడ్కో ఇళ్ల లబ్ధిదారుల సమాచారం పై స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పాత ప్రభుత్వ వైద్యశాలలో ప్రసూతి వార్డులో సరైన వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారని, ఫ్యాన్లు లేక తల్లీబిడ్డలు అవస్థలు పడుతున్నా రన్నారు. ప్రస్తుతం ఎండా కాలంలో గాలి లేక ఉక్కపోతతో పిల్లలు అల్లాడిపోతున్నారని రోగులకు సహాయం కోసం వచ్చిన బంధువులు సైతం సరైన వసతులు లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు.అదే విధంగా హాస్పటల్ లో స్లాబు పెచ్చులు కూడా ఊడిపోతూ ఉన్నాయని ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణ శివారు ప్రాంతమైన శ్రీనివాస గిరిజన కాలనీకి తాగునీటి సదుపాయం లేదని, పాలకులు పట్టించుకోవటం లేదని మండిపడ్డారు.

స్పందన ఫిర్యాదులను గడువులోగా పరిష్కరించాలి



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ వై.రవిశంకర్ రెడ్డి

ప్రజాశక్తి-నరసరావుపేట

పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎస్పీ సూచించారు. కుటుంబ,ఆర్థిక,ఆస్తి తగాదాలు మొదలగు ఆయా సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా ప్రజల నుండి అందాయని తెలిపారు. జిల్లా అదనపు ఎస్పీ(ఏఆర్) రామచంద్ర రాజు,డిఎస్పీలు విజయభాస్కం రావు, ఆదినారాయణ,రవిచంద్ర,జయరాం ప్రసాద్,ఎఆర్ డిఎస్పీ చిన్నికృష్ణ, సిఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

కేసు నమోదు చేయట్లేదు



చిలకలూరిపేట మండలం మురికి పూడిలో నెల క్రితం జరిగిన తిరునాళ్ళకు తన ద్విచక్ర వాహనంపై వెళ్లానని, అది అప హరణకు గురైందని, ఈ విషయమై చిలకలూరిపేట గ్రామీణ పోలీస్ స్టేషన్‌కు వెళితే కనీసం కేసు కూడా నమోదు చేయ లేదని ప్రత్తిపాడు మండలం చిన్న కొండ్రుపాడుకు చెందిన సాధన బోయిన శ్రీను ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారికి చెప్పగా ఎఫ్ఐ ఆర్ కాపీ కావాలని అడుగుతున్నారని చెప్పారు. తాను దాసరిపాలెం ఐటిసి కంపెనీలో చిరు ఉద్యో గినని, ఎఫ్.ఐ.ఆర్ కాపీ ఇప్పించాలని ఫిర్యాదులో కోరారు.

అప్పు తీసుకుని తిరిగి ఇవ్వట్లేదు

తన భర్తకు బాబాయి వరుస అయిన యర్రం పోతిరెడ్డి తన కుమారుడిని అమెరికాకు పంపించేందుకని తన భర్త వద్ద అప్పుగా తీసుకున్న రూ.10 లక్షలు తిరిగి ఇవ్వడం లేదని వెల్దుర్తి మండలం గంగల కుంటకు చెందిన అనూష ఎస్పీకి ఫిర్యాదు చేశారు. కరోనా సోకడంతో తన భర్త చల్లా వెంకటేశ్వరరెడ్డి మృతి చెందారని చెప్పారు. తనకు ఇవ్వాల్సిన డబ్బులు ఇస్తానని పెద్దల సమక్షంలో అంగీకరించిన పోతిరెడ్డి, ఇప్పుడు ఇవ్వనంటున్నారని, రాజకీయ నాయకులతో ఒత్తిడి తెస్తున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై మాచర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని తనకు న్యాయం చేయాలని కోరారు.

పెళ్లి చేయకపోగా.. వేధింపులు



ప్రాణాపాయస్థితిలో ఉన్న తన తాత య్య చివరి కోరిక మేరకు బొల్లాపల్లి మండలం మన్నెపల్లి తండాకు చెందిన తన మేనత్త కుమార్తెను వివాహం చేసుకునేందుకు గాను 2020లో నిశ్చితార్థం జరిగాయని, అయితే, ఆమె చదువు మధ్యలో ఆపడం ఇష్టం లేక పెళ్లికి ఒక ఏడాది గడువు కోరడంతో దానికి ఇష్టపడ్డారని, ఆ గడువు ముగిసిందని, ఇప్పుడేమో పెళ్లి చేసేదిలేదని మేనత్త, ఆమె భర్త అంటున్నారని బొల్లాపల్లి మండలం గంగుపల్లి తండాకు చెందిన ఎం. నర్సింగ్ నాయక్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. నిశ్చితార్థం చేసుకున్నందుకుగాను వారికి తాము డబ్బులు ఇవ్వాలని వేధింపులకు పాల్పడు తున్నారని, వినుకొండ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా ఫలితం లేదని, న్యాయం చేయాలని కోరారు.

మనవడు ఇంటి నుండి గెంటేశాడు



ఆటో కొనుగోలు కోసం సంతకం కావాలని చెప్పి, ఇంటికి సంబంధించన పత్రాలపై సంతకం చేయించుకున్న మనవడు (అన్న కుమారుడు) కిరణ్ తనను ఆ ఇంటి నుండి బయటకు గెంటేశాడని యడ్లపాడు మండలం తిమ్మాపురానికి చెందిన వృద్ధురాలు పుల్లగూర జయవాణి ఫిర్యాదు చేశారు. న్యాయం చేయాలని వేడుకున్నారు. తన భర్త మృతి చెందాడని, తనకు సంతానం లేరని, 2 సెంట్లలో చిన్న ఇల్లు తప్పితే తనకు ఎటు వంటి ఆధారం లేదని చెప్పారు. తన అన్న కుమారుడు వద్ద ఉంటున్న క్రమంలో ఈవిధంగా తన ఇంటిని కాజేయడమే కాక, చంపేస్తానని బెదిరిస్తున్నాడని చెప్పారు.

తీసుకున్న డబ్బు అడిగితే బెదిరింపులు

పెద్దచెరువు రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో నివసించే జయశంకర్‌కు అప్పుగా రూ.1.30 లక్షలు ఇచ్చానని, సంబంధిత పత్రాలపై చేసిన సంతకం ఆయనదు కాదని తెలిసి, తీసుకున్న డబ్బులు తిరిగివ్వమని అడిగితే చంపేస్తానని బెదిరిన్నాడని పెద్దచెరువుకు చెందిన యువతి రాజేశ్వరి ఫిర్యాదు చేశారు. తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

దుర్భాషలాడుతూ కొడుతున్నాడు



కొన్నేళ్ల క్రితం భర్త చనిపోయాడని, సంతానం లేదని, తనకు పెద్ద దిక్కు కూడా లేకపోవడంతో తన ఇంటి పక్కన ఉండే బత్తుల శంకర్ తనను దుర్భాషలాడుతు న్నాడని ఇదేమని ప్రశ్నిస్తే దాడి చేసి తల పగులగొట్టాడని కారంపూడి చెందిన పొటేళ్ల శాంతమ్మ ఫిర్యాదు చేశా రు. ఈ విషయమై కారంపూడి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే దాడికి పాల్పడిన వ్యక్తికి ఎస్ఐ అనుకూలంగా మాట్లాడుతున్నాడని ఆ ఫిర్యాదులో ఆరోపించారు.

సర్వేయర్లతో కుమ్మక్కై పొలం కాజేశారు



సర్వేయర్లతో కుమ్మక్కై తమ పొలం కాజేశారని దాచేపల్లి మం డలం తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన సోదరులు ప్రగడ సైదల్లి, నాగరాజులు ఫిర్యాదు చేశారు. కుటుంబం అప్పుల నేపథ్యంలో తమకున్న 2.50 సెంట్ల భూమిలో 1 ఎకరా భూమిని కొన్నేళ్ల క్రితం తమ గ్రామానికి చెందిన రాచకొండ కోటయ్యకు విక్రయించినట్లు చెప్పారు. ఇటీవల మిగిలిన 1.50 సెంట్ల భూమిని విక్రయిద్దామని చూడగా 15 సెంట్ల భూమి తక్కువ ఉందని అన్నారు. ప్రైవేట్ సర్వే వ్యక్తులు దుగ్గరాజు కేశవరావు, రంగనాథ్‌లు అక్రమంగా 1.15 సెంట్లకు హద్దులు నిర్ణయించారని ఆరోపించారు. కోటయ్యకు విక్రయించిన భూమిని కొలవ నీయకపోవడంతో సర్వే చేసిన కేశవరావును నిలదీయగా కోటయ్య, ఇరువురు సర్వేయర్లు తమపై అక్రమంగా దాడి చేశారని, దాచేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేస్తే రాజకీయ అండదండలతో కేసు నమోదు చేయలేదని తెలిపారు.

వదిలించుకోవాలని చూస్తున్న భర్త



ఇద్దరు సంతానం ఆడపిల్లలు కావడంతో తన భర్త అశోక్ తనను వదిలించుకోవాలని చూస్తున్నాడని, మాచర్లకు చెందిన మహిళ ప్రకృతి తన తల్లిదండ్రులు సత్యనారాయణాచారి, లక్ష్మాంబాతో పాటు తమ చిన్నారులతో కలిసి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడుకు చెందిన తన భర్తకు తల్లిదండ్రులు లేరని చెప్పింది. మాచర్లలో ఉంటున్నామని 3 నెలలుగా తన భర్త ఇంటికి రాకుండా మిర్యాలగూడ వెళ్ళి పోయాడని చెప్పింది. భర్త సోదరితో మాట్లాడితే 'ఆడపిల్లలను కన్నావు నీవు అవసరం లేదు.. వస్తే చంపేస్తాం' అని బెదిరిస్తోందని చెప్పారు.

ఆస్తిని మరిది కాజేశాడు



తమ ఆస్తి కాజేసిన మరిది అన్యాయం చేశాడని నెల్లూరుకు చెందిన ఆర్ని జయలక్ష్మి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆమె తెలిపిన వివరాలు.. ప్రయివేటు పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న నరసరావుపేటకు చెందిన తోకచుక్క బాల కృష్ణ, 1984 లో ఆమె కులాంతర వివాహం చేసు కుంది. వారికి సంతానం కలగలేదు. పెళ్ళైన కొన్ని నెలలకు ఆమెకు ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం వచ్చింది. ఈ క్రమంలో 1990 లో భర్త మెదడు సంబంధిత వ్యాధికి గురయ్యారు. ఆయ నను బతికించుకునేందుకు ఆమె అప్పులు చేశారు. 2014 లో అనా రోగ్యంతో ఉన్న భర్త బాగోగులు చూసుకునే నిమిత్తం వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోగా వచ్చిన రూ.30 లక్షలతో నరస రావుపేటలో ఇల్లు కొనుగోలు చేసి ఆ ఇంట్లోనే ఉండేవారు. భర్తకు చికిత్స చేయించేందుకు సహా యంగా ఉండేందుకు భర్త తమ్ముడు (మరిది) సత్య నారాయణ వచ్చాడు. ఆమె భర్తతో అక్రమంగా ఆ ఇంటిని రాయించుకున్నాడు. గత ఏడాది ఏప్రిల్‌లో ఆమె భర్త మృతి చెందారు. 'నువ్వు మా కులం కాకపోవడంతో నువ్వు ఉంటే బంధువులు వచ్చేందుకు ఒప్పుకోవడం లేదు' అని చెప్పి ఆమెను నెల్లూరు పంపించారు. భర్త దూరమయ్యారన్న బాధతో అనారోగ్యం పాలైన ఆమెకు షుగర్ వ్యాధి సోకి కాలి వేళ్లు తొల గించారు. ప్రస్తుతం ఆమెకు ఎటువంటి ఆధారం లేదు. అంత్యక్రియలకు రూ.2 లక్షల ఖర్చు అయిం దని చెప్పగా ఇల్లు అమ్మి ఇస్తానని ఆమె చెప్పింది. 'మా ఆచారం ప్రకారం ఏడాది వరకు ఇల్లు అమ్మడం కుదరదని మరిది చెప్పాడు. ఏడాది పూర్తి అయిందని, ఇంటి విక్రయం గురించి ఇటీవల ప్రస్తావించగా, తన అన్నయ్య తనకు ఆ ఇంటిని రాసిచ్చాడని, ఇకపై నరసరావుపేట వస్తే చం పేస్తానని తన మరిది బెదిరింపులకు పాల్పడు తున్నట్లు ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. విచారణ జరిపి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.



తిమ్మాయపాలెంలో 26 అర్జీలు

ప్రజాశక్తి - వినుకొండ

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని తిమ్మాయపాలెంలో సోమవారం గ్రామస్థాయి స్పందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి తహశీల్దార్ కిరణ్ కుమార్, ఎంపీడీవో కెఎంనాథ్, ఎంఇఒ జక్రోల్ల , ఏ ఈ ఆర్ డబ్ల్యూ ఎస్ అశోక్ రెడ్డి, వివిధ శాఖల మండల అధికారులు హాజరయ్యారు. గ్రామస్తుల నుండి భూమి సర్వే అర్జీలు 2, పట్టాదారు పాసు పుస్తకములు అర్జీలు 2, ఆన్‌లైన్ వెబ్ లాండ్ లో పేర్లు సరి చేయాలని 16 అర్జీలు, మొత్తం 26 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. అలాగే, గ్రామంలో శ్మశాన వాటిక ఆక్రమణ విషయమై గ్రామస్తులు తెలుపగా మండల తహశీల్దార్, ఎంపిడిఒలు వెళ్లి క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. శ్మశాన వాటిక భూమి ఆక్రమణ పై సమగ్ర విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.

గ్రామ స్థాయిలోనే సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి-ఈపూరు



ప్రజా సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరిం చేందుకు అవసరమైన చర్యలు చేపడుతు న్నట్లు తహశీల్దార్ ఆర్.వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. మండలంలోని కొండ్రముట్ల గ్రామ సచివాలయంలో సోమవారం గ్రామ స్థాయిలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. వివిధ సమ స్యలపై వచ్చిన అర్జీలను పరిష్కరించేలా సూచనలు చేశారు.

ఇళ్ల స్థలాల కోసం అర్జీ

ప్రజాశక్తి-ముప్పాళ్ల



స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం స్పం దన కార్యక్రమం నిర్వహించినట్లు తహశీల్దార్ భవానీ శంకర్, ఎంపిడివో శ్రీనివాసరావు తెలిపా రు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామంలోని ఎస్టీ కాలనీ వాసుల ఇళ్ళ స్థలాల కోసం అర్జీ పెట్టారని, తక్షణమే ఎస్టీ కాలనీకి వెళ్ళి పరిశీలించడం జరిగిందన్నారు.

కలెక్టర్ స్పందనకు 91 ఫిర్యాదులు



అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజల నుండి అందిన ఫిర్యాదులను మరింత నాణ్యతగా, బాధ్యతగా పరిష్కరించటానికి వీలుగా ఈనెల 9వ తేదీన జగనన్నకు చెబుదాం కార్యక్రమం సిఎం ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, జెసి జి.రాజకుమారి, డిఆర్ఒ కె.చంద్రశేఖర్‌రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం.వెంకట శివరామిరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లలితా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 91 అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో డిఆర్డీఏ, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్లు హరిహరనాథ్, యుగంధర్ కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మోవిడి వాణి, సాయిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయాలి

కేంద్రం ఇవ్వాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.2010 కోట్లు విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సిహెచ్.పాపారావు కోరారు. సర్పంచ్‌ల సమస్యలపై అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పందనలో అర్జీ అందచేశారు. పాపారావు మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లాలో సుమారు రూ.150 కోట్లు బకాయిలు ఉన్నాయని చెప్పారు. కేంద్రం నుండి రావాల్సిన బకాయిలపై కేంద్ర మంత్రిని కలిసి విజ్ఞప్తి చేయగా, రాష్ట్ర ప్రభుత్వం పిఎఫ్ఎంఎస్ లింకేజిలోకి రావాలని, ఐదో ఆర్థిక సంఘం నిధులను కూడా పంచాయతీలకు విడుదల చేసి



అసెంబ్లీలో ఎంత విడుదల చేస్తున్నారో తెలియచేసిన తర్వాత కేంద్రం నుండి నిధులు విడుదల అవుతాయని చెప్పారన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఐదో ఆర్థిక సంఘం నిధులను అసెంబ్లీలో నివేదిక పెట్టి, కేంద్రానికి రిక్వెస్ట్ పంపించాలని కోరారు. గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని, సచివాలయాల కార్యకలాపాలు సర్పంచ్‌ల ఆధీనంలోనే ఉండాలని, సర్పంచ్‌ల గౌరవ వేతనం రూ.3వేల నుండి రూ.15వేలకు పెంచాలని పలు సమస్యలపై అర్జీ అందచేశారు. సమస్యల పరిష్కారానికి 1-7వ తేదీ వరకూ ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులకు వినతిపత్రాలు ఇస్తామని, అప్పటికీ పరిష్కారం కాకపోతే ఉద్యమం చేపడతామని చెప్పారు. అర్జీ ఇచ్చిన వారిలో అసోసియేషన్ నాయకులు యం.సుధాకర్, జాస్తి వీరాంజనేయులు తదితరులున్నారు.

ఉద్యోగానికి రానివ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు

విధుల నుండి తొలగించిన తనను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ కాకుమాను మండలం, రేటూరుకు చెందిన వెలుగు యానిమేటర్ చుండూరు జ్యోతి స్పందనలో అర్జీ అందజేశారు. అదే గ్రామంలో ఒ.బి పనిచేస్తున్నానని, బొంత నాగరత్నం, అమె కుమారుడు బొంత సుధీర్ తన ఫ్యామిలీ విషయాలు, ఉద్యోగ



విషయంలో ఇబ్బంది పెడుతున్నారని, దీనిపై పోలీసు స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఎంపిఎంకు కూడా చెప్పటం వల్ల సదరు అధికారి కూడా తనను దుర్భాషలాడుతూ ఉద్యోగానికి రాకుండా ఇబ్బంది పెడుతున్నారన్నారు. గత 8 నెలలుగా వేతనం కూడా ఇవ్వట్లేదన్నారు. తన కుటుంబ జీవనాధరం ఉద్యోగమేనని, కావున తనను విధుల్లోకి తీసుకోవాలని, పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరారు.



వెంకట్ కు జ్ఞాపిక అందిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

చిత్రలేఖన ఉపాధ్యాయులు వెంకట్‌కు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్ :మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్‌టిఆర్ శకపురుషుని శతజయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని థియేటర్లో సోమవారం ఎన్‌టిఆర్ నటించిన శ్రీకృష్ణపాండవీయం చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. రోజుకొక కళాకారులను సత్కరించే కార్యక్రమంలో సాంఘిక నాటక కళాకారుడు, చిత్రలేఖనోపాధ్యాయుడు బెల్లంకొండ వెంకట్‌ను టిడిపి నాయకులు ధూపంవీర సంగమేశ్వరరావు, కె. మహీధర్, ఎన్ .నాగేశ్వరరావు, ఉప్పలపాటి రాజా, కె.బాబురావు, పి. శ్రీనివాసరావు, రోహిణి కుమార్, సుధాకర్, ఎ.వెంకటేశ్వరరావు, శివరామిరెడ్డి, వి.సుభాష్ చంద్రబోస్‌లు ఎన్‌టిఆర్ జ్ఞాపికను అందజేసి సత్కరించారు. థియేటర్ కమిటీ సభ్యులు పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఎస్. సాంబశివరావు, డి.భవాని,ఎన్టీఆర్ జగన్, జి. ప్రసాద్, ఈ. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రేపు నిరసన

ప్రజాశక్తి- మంగళగిరి: విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మే 3న మంగళగిరి అంబేద్కర్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా మంగళగిరి సిపిఐ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటుకరణం ఆపేంతవరకు నిరసన కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రజా సంఘాలు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని జయప్రదం చెయాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు కె. కాశయ్య, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎ. ప్రభాకర్, టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు జి.దుర్గారావు, పట్టణ బీసీసెల్ అధ్యక్షుడు వి. మాధవరావు, సింహాద్రి రామారావు పాల్గొన్నారు.



కూలిపోయిన గోడ, గడ్డకట్టిన సిమెంట్

సైడ్ కాల్వల నిర్మాణంలో నాణ్యతా లోపాలు

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్ :పట్టణంలోని 26 వార్డులో నాణ్యత లోపంతో నిర్మాణాలు చేపడుతున్నారని దీంతో సైడ్ కాలువ కుప్పకూలిపోతున్నాయని టిడిపి నాయకులు సోమవారం తీవ్రంగా ఖండించారు. రూ.50 లక్షలతో నిర్మిస్తున్న సైడు కాలువలకు నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపడుతున్నారని అన్నారు. గడ్డకట్టిన సిమెంట్ , ఇసుక బదులుగా డస్ట్ వంటి నాసిరకం మెటీరియల్ నిర్మిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ఎంఆర్ఓ ఆఫీస్ రోడ్డు నిర్మాణంలో ఇసుక బదులు డస్ట్ వాడటం వలన నెల రోజులు కాకముందే రోడ్డు పాడై రాళ్లు బయట పడ్డాయాని అన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య నీతి నిజాయితీ వుంటే విజిలెన్స్ ఎంక్వయిరీకి ఆదేశించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు పఠాన్ అహ్మద్ ఖాన్, మండల అధ్యక్షులు బి.బాబురావు, మాజీ కౌన్సిలర్స్ షేక్ శిలార్ బాషా, టి.లక్ష్మీనారాయణ చౌదరి ఎ. చంద్రమోహన్‌లు పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి -మంగళగిరి:పట్నంలోని రాజీవ్ గృహకల్ప రోడ్ల గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి సంబంధించిన స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆళ్ల రామకష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, వైసీపీ పట్టణ అధ్యక్షులు ఎం. మల్లేశ్వరరావు, ఈవో ఏరామకోటిరెడ్డి పాల్గొన్నారు.

మతోన్మాద బిజెపిని సాగనంపాలి : సిపిఎం

ప్రజాశక్తి-పెదకాకాని

ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపిని సాగనంపి దేశాన్ని కాపాడుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజి అన్నారు. సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం ప్రచార బేరి కార్యక్రమంలో భాగంగా పెదకాకాని సుందరయ్య కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ప్రతి వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాల్సిన సమయమొచ్చిందన్నాం మోడి, అమిత్ షా నాయకత్వంలో బిజెపి ఆర్ఎస్ఎస్ కూటమి అన్నదమ్ములా కలిసి మెలిసి ఉండాల్సిన ప్రజల మధ్య మత విద్వేశపుచిచ్చు రాజేష్తోందని, మరోవైపు ఆదాని అంబానీ లాంటి అతి సంపన్నులకు దేశ సంపదను దోచి పెడుతుందని అన్నారు. ప్రశ్నించే ప్రతి ఒక్కరిని



కరపత్రాలు పంచుతున్న సిపిఎం నాయకులు

నిరంకుశంగా అణిసి వేస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ చేస్తూ ఆదానీ లాంటి వారికి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పెట్రోల్,డీజిల్ , గ్యాస్, నిత్యావసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. ఈ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాలు చేసి విశాఖ స్టీల్ ప్లాంట్‌ని కాపాడుకోవాలని అన్నారు.కార్యక్రమంలో ఎ. బాబురావు,బి.సాంబయ్య ఎ.నాగేశ్వరరావు, షేక్ అనార్బి, విజయలక్ష్మి, పి. జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ద్వారా దస్తావేజులు అందజేస్తున్న వేణుగోపాల్

సమాధులకు వెళ్ళే బాటకు 1.5 సెంట్లు దానం

ప్రజాశక్తి - చేబ్రోలు: మండలంలోని గొడవర్రులో ఎస్సీ (సమాధులు) శ్మశాన వాటికకు వెళ్లేందు అవసరమైన బాట ఉపయోగార్థం 1.5 సెంట్లు స్థలాన్ని నారాకోడూరుకు గ్రామానికి చెందిన లగడపాటి వేణుగోపాల్ ' ఆయన తండ్రి లగడపాటి కృష్ణ స్వరూప్ జ్ఞాపకార్థం దాన రూపంలో పంచాయతీ సర్పంచ్ ,గ్రామ ప్రజలు సమక్షంలో అందజేశారు. బాట స్థలాన్ని పంచాయితీ అధికారులకు ఎమ్మెల్సీ లక్ష్మణరావు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, విఎస్ ఆర్ కళాశాల విశ్రాంత గణిత విభాగాధిపతి ప్రొఫెసర్ అడ్డాల ఆంజనేయులు చేతులు మీదుగా గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీరామ్ విజయ శ్రీ , సర్పంచ్ జానకి దేవిలకు బాటస్థలానికి సంబంధిచిన దస్తావేజులను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బీరం జానకి దేవి మాట్లాడుతూ మా గ్రామ ప్రజలు ఎస్సీ, ఎస్టి సమాధులు శ్మశాన వాటికకు వెళ్లే మార్గం కోసం స్థలాన్ని దానం చేయటం గొప్పవిషయం అన్నారు. లగడపాటి వేణుగోపాల్‌కి గ్రామస్తులు, పంచాయితీ కార్యాలయ సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.

పెన్షనర్లు ఇకెవైసి చేయించుకోవాలి

ప్రజాశక్తి-తెనాలి

ప్రభుత్వ పింఛనుదారులు ఈ నెల 10లోగా ఈ కెవైసి చేయించుకోవాలని పెన్షనర్స్ అసోసియేషన్ తెనాలి అధ్యక్ష కార్యదర్శులు మాచిరాజు రామకృష్ణమూర్తి, బొమ్మదేవర వెంకటేశ్వరరావు సోమవారం తెలిపారు. ఈ కేవైసి సబ్ ట్రెజరీ కార్యాలయంలో చేస్తారని, ఎలాంటి రుసుము చెల్లించాల్సిన పనిలేదన్నారు. ట్రెజరీకి వెళ్లేటపుడు ఆధార్‌కు లింకైన సెల్‌ఫోన్, సిఎఫ్ఎంఎస్ నెంబరును తీసుకువెళ్ళాన్నారు. వివరాలకు పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో సంప్రదించాల్సిందిగా వారు కోరారు.

చట్టాలపై అవగాహనకే న్యాయ విజ్ఞాన సదస్సులు

ప్రజాశక్తి-తెనాలి

ప్రజలకు చట్టాలపై అవగాహన పెంపొందించేదుకే న్యాయవిజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.శ్రీసీత అన్నారు. మే డే పురస్కరించుకుని స్థానిక సత్యనారాయణ లేక్ పార్కులో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న న్యాయమూర్తి శ్రీసీత మాట్లాడుతూ కార్మికులంతా వారి హక్కుల పరిరక్షణకు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మహిళా కార్మికులు కూడా స్త్రీల హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మందలపు వేణుగోపాలరావు, శానిటరి ఇన్‌స్పెక్టర్లు ఎ.రామచంద్రరావు, డి.శ్రీనివాసరావు, న్యాయసేవాదికార సంస్థ సిబ్బంది షేక్ మహబూబ్,వై.అనిల్‌కుమార్, ఎస్ఐ నాగేవ్వరావు పాల్గొన్నారు

అత్యుత్తమ ఫలితాల సాధనే మహిత అకాడమి లక్ష్యం

ప్రజాశక్తి-తెనాలి

పోటీ ప్రపంచానికి దీటుగా ప్రణాళికాబద్ధమైన విద్యాబోధన, క్రమశిక్షణ, అన్నింటినీ మించి అత్యుత్తమ ఫలితాలను సాధించటమే లక్ష్యంగా శ్రీ మహిత అకాడమి పనిచేస్తుందని ఆ సంస్థ డైరెక్టర్లు కె.రాజశేఖర్, కె.స్వరూపరాణి వెల్లడించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో ఆ సంస్థ ఉత్తమ ఫలితాలను సాధించినట్లు చెప్పారు. పట్టణంలోని లెక్చరర్స్ కాలని గిరిజ హాస్పిటల్ పక్కన, అలాగే రేపల్లెలోని నిజాంపట్నం రోడ్డు పాత రామకృష్ణ స్కూల్ ప్రాంగణంలో శ్రీ మహిత అకాడమి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనికి తోడు చిలువూరులోని శ్రీ రామా వారి కెవిఎస్‌ఆర్‌టి జూనియర్ కళాశాల కూడా నడిపిస్తున్నట్లు చెప్పారు. అర్హత,



సీనియర్ ఇంటర్‌లో సత్తా చాటిన ఎన్.విజ్ఞేష్, ఎస్.రాజీవ్ ప్రకాష్, వై.కోటేశ్వరరావు, కె.గగన వర్షిణి, జూనియర్ ఇంటర్‌లో సత్తాచాటిన ఎన్.ధాత్రి, ఎన్.యునైసి

అనుభవం కలిగిన అధ్యాపకులతో, విశాలమైన తరగతి గదులు, బాలబాలికలకు విడివిడిగా ప్రత్యేక వసతిగృహ సదుపాయాలున్నాయన్నారు. డే స్కాలర్స్‌కు వ్యాన్ సౌకర్యం కల్పించారు. ఇక 2023 మార్చి ఇంటర్ ఫలితాలను పరిశీలిస్తే జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో ఎన్.ధాత్రి 470 మార్కులకు 464 మార్కులు, బైపిసి విభాగంలో ఎన్.యునైసి 440 మార్కులకు 430 మార్కులు సాధించింది. అలాగే 450కి పైగా మార్కులు సాధించిన వారు మరో 11 మంది విద్యార్థులున్నారు. సీనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎంపిసిలో 1000 మార్కులకు ఎన్.విజ్ఞేష్ 979, ఎస్.రాజీవ్ ప్రకాష్ , వై కోటేశ్వరరావు 978, బైపిసిలో కె.గగన వర్షిణి 976 మార్కులు సాధించారు. 940 మార్కులకు పైగా సాధించిన వారు 26 మంది విద్యార్థులున్నారు.విద్యారంగంలో మారుతున్న నూతన విధానాలకు అందిపుచ్చుకుని భవిష్యత్‌లో మరింత మెరుగైన ఫలితాలను సాధిస్తామన్నారు.

7వ తేదీ నుండి ఐఎఎస్ ఫౌండేషన్ క్లాసులు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక బ్రాడీపేట 2/6లోని యుటిఎఫ్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈనెల 7వ తేదీ నుండి ఐఎఎస్ ఫౌండేషన్ క్లాసులు ఉచితంగా నిర్వహిస్తామని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, స్టూడెంట్ యూనియన్ ఫర్ నేషన్(సన్) కన్వీనర్ కె.సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 10 రోజులపాటు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకూ నిర్వహించే శిక్షణలో నిపుణులు, ఉన్నతాధికారులు తరగతులు తీసుకుంటారని తెలియజేశారు. పాఠశాల విద్యార్థులు కూడా హాజరు కావచ్చని తెలిపారు. ఇతర వివరాలకు, పేర్లు నమోదుకు 9121514792, 7207566702, 9493906174 నంబర్లలో సంప్రదించాలన్నారు.


పల్నాడు జిల్లా ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న గుంటూరు విజయకుమార్ తదితరులు


గుంటూరు జిల్లా ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న పాశం రామారావు తదితరులు

జిల్లా గర్వించదగ్గ విద్యావేత్త కన్నా మాస్టారు

ప్రజాశక్తి-గుంటూరు


కన్నా మాస్టర్ దంపతుల్ని సన్మానిస్తున్న మేయర్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే తదితరులు

వాణిజ్య శాఖలో ఉన్నతాధికారిగా తన ఉద్యోగాన్ని తణప్రాయంగా వదులుకొని పేద బడుగు బలహీన వర్గాల పిల్లల విద్యాభివద్ధికి గత ఐదు దశాబ్దాల నుండి తన జీవితాన్ని అంకితం చేసిన విశిష్ట విద్యావేత్త డాక్టర్ కన్నా మాస్టర్ అని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు పేర్కొన్నారు.సోమవారం స్థానిక రైలుపేట కన్నా ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఏఎన్‌యు డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్ నుండి డాక్టరేట్ అందుకున్న కన్నా మాస్టార్‌ను, ఆయన సతీమణి రాజేశ్వరిదేవిని మేయర్ మనోహర్‌నాయుడు, ఎమ్మెల్యే ముస్తఫా, ఎమ్మెల్సీలు కె.ఎస్.లక్ష్మణరావు, డొక్కా మాణిక్య వరప్రసాద్, చంద్రగిరి ఏసురత్నం సన్మానించారు. కార్యక్రమంలో విశ్రాంతి వాణిజ్య పనుల డిప్యూటీ కమిషనర్ డాక్టర్ చంద్రశేఖరరావు, ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మికవర్గ పత్రిక ప్రజాశక్తి

ప్రత్యేక సంచికలు ఆవిష్కరించిన గుంటూరు, పల్నాడు జిల్లా కార్యదర్శులు పాశం రామారావు, గుంటూరు విజయకుమార్

పలువురు అధికారుల అభినందన

ప్రజాశక్తి-గుంటూరు : ప్రజాశక్తి మేడే ప్రత్యేక సంచికను సోమవారం స్థానిక బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, జెవివి నాయకులు వెంకట్రావు ప్రజాశక్తి సిటి ఇన్‌ఛార్జి కె సుధీర్ అధ్యక్షతన సభలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు తొత్తులుగా పనిచేస్తున్న క్రమంలో కార్మిక వర్గ హక్కుల కోసం, కార్మికుల సమస్యలను వెలుగులోకి తీసుకొస్తున్న ఏకైక పత్రిక ప్రజాశక్తి అన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న కార్మిక నాయకుల వ్యాసాలతో, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యేక సంచిక ద్వారా వెలుగులోకి తేవటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రజాశక్తి జిల్లా కన్వీనర్ బి.సుధాకిరణ్, జిల్లా ఇన్‌చార్జి సిహెచ్.శంకర్, సిపియం నాయకులు కృష్ణ, ప్రజాశక్తి బుక్‌హౌస్ ఇన్‌ఛార్జి సతీష్ తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి మే డే సంచికను జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖర్ రావు సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. సంచికలో ఉన్న కథనాలను ఆయన పరిశీలించారు. **నరసరావుపేట :** కార్మికుల హక్కులను ఎప్పటికప్పుడు కార్మికులకు అన్ని వర్గాల ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో ప్రజాశక్తి ప్రచురించడం అభినందనీయమని సిపిఎం పల్నాడు కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ అన్నారు. స్థానిక వినుకొండ రోడ్డులోని రిటైర్ ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయం (సిఐటియు) ప్రాంగణంలో కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తి దినపత్రిక ప్రచురించిన ప్రత్యేక సంచికను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు అనుముల లక్ష్మీశ్వర రెడ్డి, డి.శివకుమారి, జి.మల్లీశ్వరి, కామినేని రామారావు, సరికొండ వెంకటేశ్వరరాజు,కోంద్రు ఆంజనేయులు, ఏవికె దుర్గారావు, కోటిరెడ్డి, ప్రజాశక్తి డివిజన్ ఇంచార్జ్ జి.ప్రేమసాగర్ తదితరులు పాల్గొన్నారు.**తెనాలి :** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తి తెలుగు దిన పత్రిక రూపొందించిన మేడే ప్రత్యేక సంచికను సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఆవిష్కరించారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ప్రజాశక్తి బృందంతో కలిసి సంచికను ఆవిష్కరించిన అనంతరం ఆమె కార్మిక, కర్షక లోకానికి మే డే శుభాకాంక్షలు తెలిపారు. మే డే ప్రాధాన్యత వివరిస్తూ రూపొందించిన ప్రత్యేక సంచికపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఆవిష్కరణలో ప్రజాశక్తి డివిజన్ ఇన్‌చార్జి జి.ప్రభాకరరావు, విలేకరులు ఎం.రవికుమార్, ఎ.శ్యామ్‌సాగర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్ :** నిరంతరం ప్రజలకు వెన్నుదన్నుగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి ప్రజాశక్తి చేస్తున్న కృషి అభినందనీయంమనీ సత్తెనపల్లి ఇంచార్జి ఎడిఎ ఎస్ శ్రీధర్ రెడ్డి అన్నారు. మేడే సందర్భంగా ప్రజాశక్తి ప్రచురించిన పల్నాడు జిల్లా మేడే ప్రత్యేక సంచికను ఎడిఎ ఎస్ శ్రీధర్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజాశక్తి పల్నాడు డివిజన్ ఇంఛార్జి నీరుకొండ కృష్ణ, విలేకర్లు పాల్గొన్నారు.

పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవాలి


సిపియం జిల్లా కార్యాలయం వద్ద మాట్లాడుతున్న పాశం రామారావు



ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో..

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ కార్మిక దినం మేడే సందర్భంగా కార్మిక హక్కులను, పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు ప్రతినబూనాలని సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా స్థానిక బ్రాడిపేటలోని సిపియం జిల్లా కార్యాలయం వద్ద జిల్లా నాయకులు వై.కృష్ణకాంత్ అద్యక్షతన అరుణపతాక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఆఫీసు వద్ద అరుణపతాకాన్ని సీనియర్ నాయకులు ఆది నికల్సన్, వెంకటపతి స్థూపం వద్ద అరుణపతాకాన్ని నాయకులు జి.వెంకట్రావు, ఆఫీసుపైన వున్న జెండాను నగర నాయకులు లూదర్‌పాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడారు. కార్యక్రమంలో సిపియం నాయకులు ఎమ్.డి.అక్బర్, బి.సుధాకిరణ్, సుధీర్, శంకర్, ఎమ్.కిరణ్, కృష్ణతదితరులు పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తితో కార్మిక పోరాటాలు

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించేందుకు 'మేడే' స్ఫూర్తితో కార్మిక వర్గం అంతా ఐక్యంగా పోరాడాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయ రమాదేవి పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా ఆటోనగర్‌లోని అల్యూమినియం కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, నవభారత్ సెంటర్ , రామిరెడ్డితోట, పట్నం బజార్లోని కన్యకా పరమేశ్వరి గుడి సెంటర్, ఉల్లిపాయల ముఠా, లాడ్జి సెంటర్లోని టైల్స్ అండ్ శానిటరీ ముఠా ఆధ్వర్యంలో జెండాలు ఆవిష్కరిచారు. అనంతరం మస్తాన్ దర్గా సెంటర్‌లోని కలప డిపోల వద్ద గుంటూరు నగర ముఠా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కార్మికుల ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దయా రమాదేవి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను నిర్వీర్యం చేసేందుకు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని విమర్శించారు. కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ఈ ప్రభుత్వాలను గద్దెదింపటమే దీనికి పరిష్కారమని తెలిపారు. మేడే జెండాను ముఠామేస్త్రి హుస్సేను ఎగురవేశారు. సభకు యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా, సిఐటియు పశ్చిమ ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు, అధ్యక్షులు బి.సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు.

కోల్డ్ స్టోరేజి వర్కర్స్ ఆధ్వర్యంలో..: మేడే సందర్భంగా కోల్డ్ స్టోరేజి వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ల ఆధ్వర్యంలో స్థానిక నేషనల్ హైవే వద్ద సిఐటియు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు కె.నళినీకాంత్, వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు చింతాడ విష్ణు, కొల్లా గోవిందు, కోశాధికారి చాపల కోటి, వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతి, ఎంప్లాయీస్ యూనియన్ ప్రెసిడెంట్ రమేష్ ప్రసంగించారు.

యుటిఎఫ్ కార్యాలయంలో..:మేడే సందర్భంగా స్థానిక బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ముఖ్య వక్తగా హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యోగులు, కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఉద్యమ నేత చెన్నుపాటి విగ్రహానికి యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ ఛైర్మన్ యం.హనుమంతరావు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, యం.కళాధర్, నాయకులు జి.వెంకటేశ్వర్లు, సిహెచ్.ఆదినారాయణ, ఎండి.షకీలాబేగం, యం.గోవిందు పాల్గొన్నారు.

పాతగుంటూరులో..: సిపియం పాతగుంటూరు శాఖ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా పాతగుంటూరులోని పలు చోట్ల జెండాలు ఆవిష్కరించారు. సుద్దపల్లి డొంక సెంటర్‌లో సిఐటియు జెండాను నాయకులు టి.శ్రీనివాస్, కృష్ణుడి కళ్యాణ మండపం వద్ద ముత్యాలరావు, బిఆర్ స్టేడియం వద్ద ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను, సివిల్ సప్లైస్ హమాలీ యూనియన్ జెండాను సిఐటియు నగర కార్యదర్శి కె.శ్రీనివాస్, సుందరయ్య గ్రంధాలయం వద్ద సిపియం జెండాను పార్టీ జిల్లా నాయకులు ఎల్.అరుణ, బాలాజీ నగర్‌లో పార్టీ జెండాను నగర కమిటీ సభ్యులు ఎస్.కార్తీక్ ఆవిష్కరించారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో..: గుంటూరు నగర భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నగరంలో స్థానిక పట్టాభిపురం, కంకరగుంట గేటు, లాడ్జి సెంటర్, గుజ్జనగుండ్ల, ఇన్నర్ రింగురోడ్డు వద్ద కార్మిక అడ్డాలలో సంఘం జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు ఆది నికల్సన్, నాయకులు బి.సత్యనారాయణ, కాపు శ్రీనివాస్, షేక్.ఖాసింవలి, దొడ్డా కోటేశ్వరరావు, సీపాన పద్మనాభుడు, లూదర్‌పాల్ పాల్గొన్నారు.

సుందరయ్య నగర్‌లో..: స్థానిక 41వ వార్డులోని పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లో ప్రజానాట్యమండలి నాయకులు గోనె లూథర్ పాల్ సిపియం జెండాను, సిఐటియు జెండాను నాయకులు షేక్.మస్తాన్‌వలి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాలనీ కార్యదర్శి ఆంజనేయులు, పద్మనాభుడు, నాయుడుపద్మ, అచ్యుత కుమారి పాల్గొన్నారు.

ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో..: యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పొన్నూరు రోడ్డులోని విద్యుత్ భవన్ వద్ద సిపిడిసిఎల్ అధ్యక్షులు దాసరి వెంకటేశ్వరరావు పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే డి3 కార్యాలయం, సూపర్‌బజార్ సబ్‌స్టేషన్, గుజ్జనగుండ్లలోని విద్యుత్ కార్యాలయం, పెదకాకాని విద్యుత్ కార్యాలయం జెండాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.నాగబ్రహ్మాచారి, సిఐటియు జిల్లా కార్యదర్శి సుబ్బారావు, రీజనల్ కమిటీ సభ్యులు రవికుమార్, చెన్నకేశవులు, రాంప్రభాకర్, సుబ్బారెడ్డి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు. లాంఫాంలోని ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ప్రాంతీయ పరిశోధనా స్థానం, ఉద్యాన పరిశోధనా స్థానం, లాంలోని సిఐటియు ఆధ్వర్యంలో నూతనగా ఏర్పాటు చేసిన జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టైమ్ స్కేల్ కార్మికురాలు కుమారి, ఎన్‌జిరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు బి.ముత్యాలరావు జెండాలను ఆవిష్కరించారు. గుంటూరు నగర ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నగరంలోని హిందూ కాలేజి కూడలి, మున్సిపల్ ట్రావెలర్స్ బంగ్లా, గుజ్జనగుండ్ల, పెరుగుచెట్టు, అరండల్‌పేట, ఏటి అగ్రహారం, గోరంట్ల చిల్టీస్ దాబా, వికాస్ నగర్ మెయిన్ రోడ్డు, పలు చోట్ల జెండాలను ఆవిష్కరించారు. ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని వెహికల్ షెడ్, శ్రీనివాసరావుపేట, గోరంట్ల, గాంధీపార్క్ వద్ద సిఐటియు జెండాలను ఆవిష్కరించారు.


యుటిఎఫ్ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు


కోల్డ్ స్టోరేజి యూనియన్ ఆధ్వర్యంలో

పాతగుంటూరులో



సుందరయ్య నగర్‌లో


ఎలక్ట్రిసిటీ యూనియన్ ఆధ్వర్యంలో..


లాం ఫాం వద్ద